VISALAANDHRA, VIJAYAWADA—Phone No. 376

రిజిష్టర్డు నెం. 6097. 4 పేజీలు : ఒక అణా

"ఫర్ ఎ లాస్టింగ్ పీస్ - -
- ఫర్ ఎ పీపుల్స్ డెమోక్రసీ"

[ప్రపంచంలోని 19 భాషలలో ప్రతివారం వెలువడే కొమిన్‌ఫారం పత్రిక]

ఇంగ్లీషు. ప్రతి సంవత్సరం చందా 4 రూపాయలు మాత్రమే.

ఈ క్రింది అడ్రసుకు చందా పంపితే సాధారణ బుక్‌పోస్టులో నుండి మీకు పోస్టు చేయబడుతుంది.

పీపుల్స్ పబ్లిషింగ్ హౌస్ లిమిటెడ్, బొంబాయి - 4

విశాలాంధ్ర

సంపుటి 2 ★ విజయవాడ : శనివారం; మే 9, 1953 ★ సంచిక 52

ఆదివారం సంచికలో ....

* వేలాది న్యాయ ఉద్యోగులకు ఉద్వాసన
* సింహళ, సైనా వ్యాపార ఒడంబడిక
* ఉభయ వైల్వే కార్మిక సంఘాల విలీనీకరణ
* ప్రణాళిక కార్యాలయంలో కాంగ్రెసుకు తలకొప్పి
* కళానిక, గేయాలు, తదితర వ్యాసాలు

ఆంధ్ర జాతీయైక్యతకు, విశాలాంధ్ర నిర్మాణానికి తోడ్పడే రాజధాని

ఎంచుకోవడం సముచితమని ఆంధ్ర కమ్యూనిస్టుకమిటీ కార్యదర్శి ప్రకటన

విశాఖపట్టణం కంటె విజయవాడ అన్నివిధాలా తగిన ప్రదేశమని స్పష్టీకరణ

విజయవాడ, మే 7

ఆంధ్ర జాతీయైక్యతకు, అభ్యుదయానికి విశాలాంధ్ర నిర్మాణానికి దోహదమిచ్చే రీతిగా ఆంధ్ర రాజధాని నిర్ణయం జరగాలని రాష్ట్ర కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి (శ్రీ) మద్దుకూరి చంద్రశేఖరరావుగారు నేడొక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. విశాఖ కంటె, విజయవాడ అన్నివిధాలా తగినదని సవివరంగా స్పష్టం చేశారు.

ఆ ప్రకటనలో వారిలా వివరిస్తున్నారు :

ఆంధ్రరాష్ట్ర రాజధానిని నిర్ణయించేందుకు మద్రాసు అసెంబ్లీలోని ఆంధ్ర శాసన సభ్యులు జూన్ ఒకటవ తేదీన సమావేశం కాబోతున్నారు. తమ ప్రతినిధులైన ఆ అసెంబ్లీ సభ్యులకు సూచనలివ్వాలిసిన బాధ్యత ఆంధ్ర ప్రజానీకమంతటిపైనావుంది.

రాజధాని నిర్ణయం ఆంధ్ర జాతి ఐక్యతకు, అభ్యుదయానికి దోహదమిచ్చేదిగా వుండాలి. అన్ని ప్రాంతాల వారికీ అందుబాటులోవుంటూ, విశాలాంధ్ర నిర్మాణానికి తోడ్పడేదిగా వుండాలి. అలా సర్వజనాంగీకారమైన నిర్ణయం చేయగలిగినపుడే భావితరాలవారి మన్ననలను పొందగలుగుతాము.

పానకంలో పుడకలు

ఆంధ్ర విశ్వవిద్యాలయ కేంద్రాన్ని విశాఖపట్నానికి తరలించినందునవచ్చిన దుష్ఫలితాలను మనమెన్నడూ మరచిపోలేము. రాయలసీమ విద్యాలయాలు మద్రాసు యూనివర్సిటీకి రధములు పడిన శంకితి, కోస్తా జిల్లాల - రాయలసీమ జిల్లాల మధ్య అఖాతమేర్పడిన సంకితి నేటికీ ఆంధ్ర ప్రజాహృదయాన్ని చికిల చేస్తూంది.

కాని చరిత్ర నేర్పిన గుణపాఠాలను నేర్చుకోలేని స్వార్థపరులుకొందరు మంత్రి పదవుల పంపకంలో నిమగ్నులయి, ఆంధ్ర రాజధానిని తిరిగి విశాఖపట్నంకు తరలింపుకు ప్రోవాలని కృషి చేస్తున్నట్లు తెలుస్తూంది.

తెలంగాణాతోకూడిఆంధ్రరాష్ట్రంలో చేరే విశాలాంధ్రఏర్పడినపుడు హైదరాబాద్ నగరమే విశాలాంధ్ర రాజధాని కాదగునని ముక్కోటి తెలుగు ప్రజలూ కోరుతున్నారు. ఇప్పటిదాకారంలో వున్న కాంగ్రెసు పార్టీయే సైతం నవాబుకు రక్షణ యిస్తూ, విశాలాంధ్ర నిర్మాణానికి అడ్డుపడుతూందని కూడ అందరూ ఎరుగుదురు.

విశాలాంధ్ర నిర్మాణానికి అన్ని తగులుతున్న పెద్ద మనుష్యులే "తాత్కాలికమనే" పేరుతో రాజధానిని విశాఖపట్టణంలో పెట్టాలని మంతనాలాడుతున్నట్లు తెలుస్తూంది. సంకుచితమైన తాత్కాలిక ప్రయోజనాల దృష్టితో జాతి భవిష్యత్తుకే నష్టం కలిగించడానికి వీరు తయారవుతున్నారు.

ఇప్పుడు మనం పరిష్కరించుకోవలసింది రానున్న ఆంధ్ర రాష్ట్రానికి రాజధానినే. కాబట్టి తాత్కాలికమా? శాశ్వతమా? అనే మీమాంసకు ఆస్కారమే లేదు. విశాలాంధ్ర ఏర్పడ్డి నప్పుడు ఎలాగూ హైదరాబాద్ నగరం రాజధాని అవుతుంది.

ఆంధ్రరాష్ట్ర రాజధాని

1. విజయవాడ ఆంధ్ర జేశానికి మధ్యలో వుంది. రైల్వేలకు, కాలువలకు, ట్రంకు రోడ్డులకు కూడలిగా వుంది. రేడియో స్టేషన్, విమానాశ్రయం వుంది.

2. రవాణా సౌకర్యాలు కలిగి నడిగడ్డలో వున్నందువలవవిజయవాడఅన్ని ప్రాంతాలకు అందుబాటులో వుంది. తెలంగాణాతో సమీపంలో వున్న విజయవాడలో ఆంధ్రరాష్ట్ర రాజధానిని ఏర్పరచుకుంటే ఆంధ్ర జాతీయైక్య

(మిగతా 4 వ పేజీలో)

ఇండియా కంతటికీ ఒకే బార్ కౌన్సిల్

నెలకొల్పాలని సూచన

న్యూఢిల్లీ, మే 7

అఖిల భారత బార్ కౌన్సిల్‌ను నెలకొల్పాలని ప్రభుత్వం నియమించిన ఆలిండియా బార్ కమిటీ సిఫార్సు చేసింది. ఈ కమిటీ రిపోర్టు నేడు స్టేట్స్ కౌన్సిల్‌కు సమర్పించబడింది

సుప్రీం కోర్టు జడ్జి శ్రీ యస్. ఆర్. దాస్ అధ్యక్షతన 1951 లో ఈ కమిటీ నియమించబడింది. దీని లో ఇండియా అటార్నీ జనరల్ శ్రీ యం. సి. సెటల్వాడ్, డాక్టర్ బక్షీ చెక్ చంద్, మద్రాసు అడ్వకేట్ జనరల్ వి. కె. తిరువెంగళాచారి, హైద్రాబాద్ అడ్వకేట్ జనరల్ వి. రాజగోపాలయ్యర్, పార్లమెంటు సభ్యులు యం. ఎ. కాజ్మీ, శ్రీ పి. పి. హె, డి. యమ్. భండారీ గార్లు సభ్యులు.

న్యాయశాఖామంత్రి శ్రీ సి. పి. బిస్వాస్ ప్రజా సభలో ఈ విషయమై ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ, బార్ కమిటీ సిఫార్సులపై హైకోర్టులను, రాష్ట్ర ప్రభుత్వాలను, సంప్రతించిన తరువాతనే వాటిపై కేంద్ర ప్రభుత్వము నిర్ణయం తీసుకోగలదన్నారు. దీనికి కొంత వ్యవధి ఆవసరమన్నారు.

వ్యాపార విషయంలో సైనాపట్ల వివక్షత

ఏ రూపంలోనూ ఇండియా ప్రభుత్వం అనుమతించదని ప్రజాసభలో వెల్లడి

న్యూఢిల్లీ, మే 7

వ్యాపారం విషయంలో సైనాకు వ్యతిరేకంగా ఏ రూపంలోనైనా వివక్షతను చూపెట్టడాన్ని ఇండియా ప్రభుత్వం అనుమతించదని వాణిజ్య పరిశ్రమలమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు ప్రజాసభలో స్పష్టంచేశారు.

ఇండియాలో వ్యాపారం చేసే వారెవరు, వారు భారతీయులైనా - విదేశీయులైనా సైనాపట్ల వివక్షతతో వ్యవహరించడానికి వీలులేదని కూడా ఆయన తెలియజేశారు.

వ్యాపార విషయంలో సైనాపట్ల వివక్షత చూపించాలని అమెరికా పాలసీ ననుసరించి బ్రిటిష్ ప్రభుత్వం మనల్ని కోరినపక్షంలో అందుకు ఇండియాప్రభుత్వం నిరాకరించగలదని హామీయిచ్చినట్లయితే అన్న కమ్యూనిస్టు నాయకుడు ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ ప్రశ్నకు సమాధానంగా శ్రీ కృష్ణమాచారి పైవిధంగా చెప్పారు.

శ్రీ కృష్ణమాచారి యింకా యిలా అన్నారు:

"ఎగుమతి, దిగుమతి వ్యాపారం విషయంలో మన పాలసీ విద్వేషరహితంగానూ పరస్పరప్రయోజనదృష్టితోనూ ఉంటుంది. ఏకపక్ష దేశంపట్ల మనం విద్వేషంగా సైనాకిని అనుసరించం. ఇతరులు చిక్కు-లేసుఉన్నా; యితరులు దేనిని చేసినా మనపాలసీలో మార్పుండదు.

"ఇంగ్లండ్‌లో గ్రేటెస్ షిప్పింగ్ చట్టంక్రింద రిజిస్టరు కాబడిన ఓడలపై విధించబడే నిర్బంధాలు భారతీయ ఓడలకు - అవి బ్రిటిష్ చార్టర్డైనప్పటికి వర్తించవని కూడా తెలియజేశాను.

"సైనాతో వ్యాపారానికి సంబంధించినంతవరకూ మనం ఎలాంటి ప్రతిబంధకాలు పెట్టం. ఉభయ దేశాలమధ్య వాణిజ్య వ్యాపారాలు అభివృద్ధికావాలని మనం వాంఛించుతాం. వ్యాపారం విషయంలో కొన్ని చిక్కులున్నప్పటికీ ఉభయ దేశాలమధ్య చక్కటి వాణిజ్య సంబంధాలు వుంటాయనీ, సైనాతో మన వ్యాపారం వృద్ధి చెందాలని మనం ఆశించుతున్నాం."

శ్రీ కృష్ణమాచారి పై విషయాలు చెబుతున్నప్పుడు సభలో ప్రధాని నెహ్రూ కూడా వున్నారు.

అందనిద్రాక్ష పులుపు

ఎన్నికలపై జనరల్ డిగాల్ ఆగ్రహం

పారిస్, మే 6

ఇటీవలు జరిగిన ప్రాంచి మునిసిపల్ ఎన్నికలలో కృంగిపోయిన కొందరు ప్రాంచి పౌరులు "ఇంకెంతమాత్రం ఈ ఎన్నికలు వద్దు" అని ఒక గ్రూపుగా ఏర్పడి ఫ్రాన్సులో ఎన్నికలు రద్దు చేయాలని ఆందోళన ప్రారంభించారు.

ఈ గ్రూపు నాయకులలో జనరల్ డిగాల్, ఇతడు పూర్వం ఎన్నికలలో పాల్గొనడం వల్లనే ఫ్రాన్సులో అస్థిరత ఏర్పడిందని ఆరోపిస్తున్నాడు.

జనరల్ డిగాల్ "గ్యాలీ ఆఫ్ ది

(మిగతా 4 వ పేజీలో)

మాస్కోటులో అమ్మబడుతున్న సోవియట్ పాలచక్రాలపై చుట్టబడివున్న కాగితంపైదో



ఈ కాగితంపైన రు 1-4-0 అని గుర్తు కనబడుతున్నది. ఫోటోలో ఎడమనుండి కుడికి మూడు భాగాలుగా రష్యనుభాషలో వ్రాయబడ్డది. మొదటిభాగంలో వ్రాయబడ్డదాని అర్థం. (1) రుడ్యాస్ఫాల్టరీ ఆఫ్ మిల్క్-ప్రిసర్వ్స్, స్మోలెన్స్క్ జిల్లా, రుడ్యాపట్టణం. చల్లగాను, పొడిగాను వుండే ప్రదేశంలో డబ్బాను వుంచాలి. (2) రెండవ భాగంలో వ్రాయబడ్డదానిఅర్థం: మేటరికం పంచదారకలపబడ్డ డబ్బాపాలు. తూకం 410 గ్రైనులు. (3) మూడవ భాగంలో వ్రాయబడ్డదాని అర్థం. యు. యస్. యస్. ఆర్. మాంసం పరిశ్రమ, పాల పరిశ్రమల మంత్రిత్వశాఖ స్లావ్కెన్ సెర్నోలోకో (పాల పదార్థాలు అని అర్థం.)

క్షామపీడితులకు సోవియట్ సహాయం

మద్రాసులో దుర్వినియోగం

మార్కెటులో బహిరంగంగా పాలడబ్బాల అమ్మకం

["విశాలాంధ్ర" ప్రత్యేక విలేఖరి]

మద్రాసు, మే 7

సోవియట్ ట్రేడ్ యూనియన్ల వారు మద్రాసు రాష్ట్రంలోని కరువు పీడితుల సహాయార్థం పంపిన పాలడబ్బాలు మద్రాసు జార్జిటౌన్ బందరు వీధిలోని ఒక షాపులో బహిరంగంగా అమ్మబడుతున్నవి.

ఆంధ్రరాష్ట్ర విక్రయ్రామ నివారణ కమిటీ అభ్యర్థనను పరిశీలించి అఖిల సోవియట్ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ 5 లక్షల పాలడబ్బాలు, 5 వేల టన్నుల ఓట్స్, 10 వేల టన్నుల గోధుమ, రెండున్నర లక్షల రూపాయల ధనం మొత్తం 1 కోటి 15 లక్షల రూపాయల విలువగల సహాయాన్ని మద్రాసు రాష్ట్ర పీడితులకు పంపింది. 1952 అక్టోబరు 1 వ తేదిన యీ సహాయం "అడ్మిరల్ ఉషకోవ్" "కరాగాండా" నౌకలలో మద్రాసు రేవు చేరుకుంది.

సోవియట్ పంపిన పాలడబ్బాలు, గోధుమ వస్తువులను విక్రయ్రామ నివారణ కమిటీవారే పంచిపెట్టాలనగా ప్రభుత్వం ఆప్రయత్నంలో రెడ్‌క్రాస్ వారికి యివ్వాలని పట్టుబట్టింది. అక్టోబరు 1వ మద్రాస్ రెడ్‌క్రాస్ అధ్యక్షులయిన డాక్టర్ లక్ష్మణస్వామి ముదలియార్ గారికి సోవియట్ ట్రేడ్ యూనియన్ ప్రతినిధివర్గనాయకుడు చెరిష్కిన్ చెంతో ఆ సహాయాన్ని అందజేశాడు.

రెవిన్యూబోర్డురు దభలు

రెడ్‌క్రాస్ వారు విరాళాన్నయితే పుచ్చుకుంటామన్నారు గాని దిగుమతి సుంకాలు యిచ్చుకోవలసి వచ్చేసరికి వెనక్కు తగ్గారు. దిగుమతి సుంకం రు. 2½ లక్షలు చెల్లించుకోలేకని జెష్ రెడ్‌క్రాస్ సంస్థ సోవియట్ విరాళాల పంపకాన్ని రెవిన్యూబోర్డుకు అప్పజెప్పిందట.

(మిగతా 4 వ పేజీలో)

మంత్రి బిశ్వాస్‌పై అవిశ్వాస తీర్మానం ఉపసంహరణ

న్యూఢిల్లీ, మే 8

కేంద్ర న్యాయశాఖామంత్రి శ్రీ బిశ్వాస్‌పై జాతీయ జనతంత్ర పక్ష సభ్యుడు శ్రీ ఎస్. బి. ఖరే ప్రజా సభలో ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని నిన్న ఉపసంహరించుకున్నారు.

ఉభయ సభల ప్రతిపత్తిపైన ప్రధాని నెహ్రూ ఒక ప్రకటన చేయడము, న్యాయశాఖామంత్రి సభవారికి క్షమాపణ చెప్పుకోవడంవల్ల ఈతీర్మాన అవసరం తీరిపోయిందని శ్రీ ఖరే అన్నారు.

జగ్గయ్యపేటపంచాయితీ

అధ్యక్షుడుగా కమ్యూనిస్టు

అత్యధిక మెజారిటీ ఓట్లతో ఎన్నిక

జగ్గయ్యపేట, మే 8

కృష్ణాజిల్లా జగ్గయ్యపేట మేజర్ పంచాయితీ బోర్డుకు కమ్యూనిస్టు అభ్యర్థి (శ్రీ) సామినేని విశ్వనాధంగారు అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. మొదటి వార్డు ఫలితాలు కూడా ప్రకటించబడినాయి. ఈ వార్డులోవున్న రెండు స్థానాల్లోనూ కమ్యూనిస్టు అభ్యర్థులే అత్యధిక మెజారిటీతో గెలుపొందారు.

మొత్తం వార్డులలో యింకా ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది.

రాలివార్డు

జగ్గయ్యపేట పంచాయితీ బోర్డు ఎన్నికలు నిన్న జరిగాయి. నూటికి 95 ఓట్లు పోలయినాయి.

అన్ని వార్డులలో పేద ప్రజలు, మధ్యతరగతి ప్రజలు అభ్యర్థికంటె కమ్యూనిస్టు అభ్యర్థులకే ఓట్లు వేశారు.

జగ్గయ్యపేట పంచాయితీలో కమ్యూనిస్టులు ఎన్నిక కాకుండా చేయడానికి కాంగ్రెసు, ప్రజా-సోషలిస్టుపార్టీ, లోక్‌పార్టీ, ఆర్. ఎస్. ఎస్. నాయకులు, భూస్వాములు వీలైనన్ని అడ్డంకులు కల్పించడానికి ప్రయత్నించినప్పటికీ ప్రజలు బలాన్నంతటినీ ఏకంచేసి కమ్యూనిస్టులను ఎన్నుకున్నారు.

ఎన్నికల ప్రచార సందర్భంలో కమ్యూనిస్టుల సభలకు భిన్నశిబిరాలవారి కొన్ని చోట్ల అడ్డంకులు కల్పించినప్పటికీ ప్రజలు ఆ అడ్డంకులను లెక్కచేయక కమ్యూనిస్టులకు విజయమే.

నిన్న తెల్లవారి అంతటి నుండియే మనుష్యులు జగ్గయ్యపేటకు తీసుకొని వచ్చారు. వచ్చిన వారిలో కమ్యూనిస్టులు కాని వారిని కూడా కొంతమందిని కమ్యూనిస్టులను ఓడించడానికి స్వయంగా లేక అధికారాన్నంతటినీ వినియోగించి నున్నారు.

పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. జగ్గయ్యపేట నుండి జనరల్ ఎన్నికల్లో శాసన సభకు అత్యధిక మెజారిటీ ఓట్లతో గెలుపొందిన కమ్యూనిస్టు నాయకుడు శ్రీ వెంకటేశ్వర్లు గారు ప్రతి బూత్తునుండి పోలింగ్ ఏజెంట్లకు బహుమతులు యిచ్చి సత్కరించారు.

జగ్గయ్యపేట పంచాయితీలో కమ్యూనిస్టులు ఎన్నిక కావడంతో లిస్టుపార్టీ, లోక్‌పార్టీ, ఆర్. ఎస్. ఎస్. నాయకులు, భూస్వాములు వీరికి వంతపాడిన కాంగ్రెసు నాయకులు ఖంగుతిన్నారు.

శ్రీ జి. ఏ. సరసింహారావు

విజయవాడ, మే 8

ఇంటిపేరు స్పష్టంగా ఆంధ్రమ్మ మరియు సంఖ్యాశాస్త్రజీవ ఇంజనీయగావున్న శ్రీ జి. ఏ. నరసింహారావుగారిని, బెజవాడ సెక్రటేరియట్ కంపారిటివ్ ఇంజనీయరుగా నియమించడం జరిగింది. ఇంజనీయరు అంటూ ఎలక్ట్రిసిటీ, టెలిగ్రాఫ్ కమ్యూనికేషన్సు దబ్బతిన్నాయి. మద్రాసు మెయిల్ నిన్నరాత్రి 12 గంటలకు వచ్చింది. నిన్నరాత్రే వెళ్ళవలసిన బొంబాయి ప్యాసెంజరు, రాయచూర్ - సైదాబాద్ ప్యాసెంజరు, హుబ్లీ ప్యాసెంజరు మొదలయిన రైళ్ళన్నీ నేటి ఉదయం 9 గంటల తర్వాతగాని బయలుదేరలేదు.

విజయవాడ పట్టణంలో పెద్ద గాలి దుమారం

విద్యుచ్ఛక్తిలేక పట్టణం చీకటిమయం: 12 గంటలకాలం రైలుబండ్లు నిలిపివేత

విజయవాడ, మే 8

నిన్న సాయంత్రం 4 గంటల 45 నిమిషాలకు విజయవాడలో 20 నిమిషాలపాటు బ్రహ్మాండమైన గాలిదుమారం వీచింది. నగరంలో అనేక ప్రాంతాలలో చెట్లు, పూరిళ్ళు కూలిపోయాయి. టెలిఫోన్, టెలిగ్రాఫ్ తీగెలుకూడా కొన్ని చోట్ల తెగిపోయాయి. విద్యుచ్ఛక్తి లేనందున నిన్న రాత్రి నగరమంతా గాఢాంధకారంలో మునిగిపోయింది. రాత్రి 7 గంటల తరువాత విజయవాడ స్టేషన్‌కు వచ్చిన రైలు బండ్లన్నీ నేటి ఉదయం వరకు నిలచిపోవలసి వచ్చింది.

ఆకస్మికంగా వచ్చిన యీ గాలి దుమారంతో నగరమంతా కొంతసేపు దుమ్ము, మబ్బులతో ఆవరించింది. తెల్లటికాలంలో బజార్లన్నీ నిర్మానుష్యంగా తయారయ్యాయి. గాలి దుమారంతో బాటు వర్షం, వడగళ్లు పడ్డాయి.

పాత టౌన్‌లో కొత్తపేటప్రాంతంలోను, మరికొన్నిచోట్ల పూరిపాకలు, చాలా కూలిపోయాయి. కొన్ని యిళ్లు రప్పులకు రప్పులే లేచిపోయాయి. పార్కులలోను, రోడ్లవెంబడి వున్న చెట్లు పడిపోయాయి. కృష్ణలంకలో 7 పూరిళ్ళు దుమారం సమయంలో నిప్పంటుకొని కాలిపోయాయి. బజారులలో పూలుపలమందున్న బోర్డులు సినిమా కంపెనీల అడ్వర్‌టైజ్‌మెంటు బోర్డులు, బండ్లు గాలికి ఎగిరి దూరంగా పడిపోయాయి. నగరంలోని సినిమా హాల్సు అన్నీ మూతబడ్డాయి.

రైలు బండ్లు నిలిపివేత

నిన్న సాయంత్రం 7 గంటల తిరువాత యిచ్చటకు వచ్చిన రైలు బండ్లన్నీ స్టేషన్‌లోనే నిలచిపోయాయి. విద్యుచ్ఛక్తి ఆగిపోయిందనున నీటిసరఫరాలేక సోమవారం ఉదయం 8 గంటలవరకు బండ్లు కదలటానికి అవకాశంలేకుండాపోయింది. మంటింగ్ ఇంజన్లకు మాత్రం స్టీమ్ సప్లయిచ్యారా నీరు సప్లయి చేయడం జరిగింది. డీజిల్‌వేలను అంటూ సాక్, టెలిగ్రాఫ్ కమ్యూనికేషన్సు దబ్బతిన్నాయి. మద్రాసు మెయిల్ నిన్నరాత్రి 12 గంటలకు వచ్చింది. నిన్నరాత్రే వెళ్ళవలసిన బొంబాయి ప్యాసెంజరు, రాయచూర్ - సైదాబాద్ ప్యాసెంజరు, హుబ్లీ ప్యాసెంజరు మొదలయిన రైళ్ళన్నీ నేటి ఉదయం 9 గంటల తర్వాతగాని బయలుదేరలేదు.

పాఠకులకు మనవి

నిన్నసాయంత్రం విజయవాడలో బ్రహ్మాండమైన గాలిదుమారం, వర్షం మూలంగా, విద్యుచ్ఛక్తి పూర్తిగా ఆగిపోవడంవల్ల వార్తా ప్రసారానికీ, రైళ్ళ రాకపోకలకు అవరోధాలు ఏర్పడ్డాయి. అందువల్ల "విశాలాంధ్ర"ను పాఠకుల కందించలేక పోయినాము. నేడుకూడా వార్తాప్రసారం చక్కబడలేదు. ప్రకృతి ఉత్పాతంవల్ల కలిగిన ఈ ఇబ్బందిని పాఠకులు సోహార్దంతో గమనించ ప్రార్థన.

— మేనేజర్

గాలిమూరం వేగం గంటకు 60 - మైళ్ళు వుంటుందని అనుకుంటున్నారు. పెద్ద పట్టణం సంభవించకపోయినా, నగరవాసులుమాత్రం చాలా ఆందోళనచెందారు. వేలకు యిస్టలు తూలిపోవడమేగాక, సామాన్లుకొన్ని పోవడం కొందరికి స్వల్పగాయాలు తగలటం కూడా జరిగాయి.

విద్యుచ్ఛక్తిలేక, సరఫరా లేనందున ప్రజలు చాలా బాధపడుతున్నారు. మొన్న రాత్రికూడా విద్యుచ్ఛక్తి లేనందున పట్టణంలో సగభాగం అంధకారంలో మునిగిపోయింది. రైలు వెళ్ళిపోయిన 12 గంటలకు కూడా అతీ వుండడంలేదు.

స్టాలిన్ ఫోటోలు

24"×30" సైజు వెల 0-14-0

(స్టాల్సులో పంపబడవు. ఆఫీసుకువచ్చి తీసుకోవాలి.)

విశాలాంధ్ర ప్రచురణాలయం,
బకింగ్‌హాంపేట పోస్టు,
విజయవాడ

★ నేడే చూడండి!

శ్రీ కాకి వారి
కన్యాశుల్కం
జీవరత్నం-నాగేశ్వరరావు..నందియూర్
పంతులు-అరసాగేశ్వరరావు..వేటేటి

" భావప్రకటనా స్వాతంత్ర్యం మన జన్మహక్కు. దానికి రాజ్యాంగం సంపూర్ణంగా అభయమిచ్చే వరకు విశ్రమించము "

విశాలాంధ్ర

9-5-53 శనివారం

అసత్యారోపణలు

ఆంధ్ర ప్రజా శ్రేయస్సుకు విరుద్ధంగా పని చేయడంవలన కాంగ్రెసు మంత్రులు అసభ్యత్వాతి పాలయ్యారు. ఆంధ్ర రాష్ట్రి నిర్మాణానికి అవుపుల్లలు వేసిన కాంగ్రెసుపార్టీని ప్రజలు అసహ్యించు కుంటున్నారు.

కాంగ్రెసు మంత్రుల కుట్రలకు వ్యతిరేకంగా ఆంధ్ర ప్రజలు పోరాడారు. కృష్ణానదీ జలాలను దక్షిణాదికి తరలించుకుపోకుండా అడ్డుకట్ట గిలారు. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల కుట్రలను ఓడించి ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించుకుంటున్నారు.

కాని ఆంధ్ర ప్రజాసీకంలో పరువు ప్రతిష్ఠలను గోల్పోయిన కాంగ్రెసు నాయకులు మాత్రం తమ దుర్బుద్ధిని మార్చుకున్నట్లు కన్పించదు. తమ కుళ్ళును కప్పి పుచ్చుకోడానికి కమ్యూనిస్టులపైన నిందారోపణలకుపూనుకుంటున్న కాంగ్రెసు నాయకుల ప్రకటనలే యిందుకు నిదర్శనం.

ఉదాహరణకు జగ్గయ్యపేటలో కమ్యూనిస్టు పార్టీ ఆఫీసుపై కాంగ్రెసు-ఆర్. యస్. యస్. గూండాలు దాడిచేశారు. పంచాయితీ ఎన్నికలలో కమ్యూనిస్టు అభ్యర్థిగా పోటీ చేస్తున్న కందిబండ పిచ్చయ్యగారు వర్గ రాలను కొట్టారు. ఆఫీసు సైకిళ్ళు విరుగకొట్టారు. ఈ వార్త విన్న ప్రజలు సమూహంగా వచ్చి కాంగ్రెసు గూండాలను తరిమి వేశారు. ఈ తోపులాటలో కొందరు కాంగ్రెసువారికి కూడా దెబ్బలుతగిలాయని తెలుస్తోంది.

వాస్తవమిలా వుండగా ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షుడు సంజీవరెడ్డిగారు "కమ్యూనిస్టులు జార్జన్య పూరితమయిన పద్ధతులను తిరిగి ప్రారంభించారంటూ" పత్రికలపుఏక్కారు. నిజాన్ని కప్పి పుచ్చడానికి, తమ అనుచరులను సమర్థించడానికే యిలా తయారయ్యారనడంలో సందేహంలేదు.

కాంగ్రెసు పక్షపాతి, గుంటూరు వ్యాపారి అయిన రామనాథ గోయంకా పత్రిక ఇండియన్ ఎక్స్‌ప్రెస్ 7 వ తేదీ సంపాదకీయంలో ఆంధ్ర కమ్యూనిస్టులు "పార్టీ పాలసీ, కార్యక్రమాలలో మార్పు చేయాలని" మద్రాసు సమావేశంలో తీర్మానించినట్లు అబద్ధ ఆరోపణ చేసింది. రాష్ట్ర శాసనసభలలో కమ్యూనిస్టులు సీమాంధ్ర సాధించలేక పోయారట! అందుచే పార్లమెంటరీ కార్యక్రమం నిరుపయోగమనీ, "ఎన్నికల ద్వారా అధికారం స్వాధీనం చేసుకోడం అసంభవమనీ" నిర్ధారించారట! ఇవన్నీ అబద్ధ ఆరోపణలని ఆంధ్ర కమ్యూనిస్టు కమిటీ తీర్మానాలను గమనించిన వారందరికీ స్పష్టంగా బోధపడుతుంది. కాని మార్వాడీ గుప్తా వ్యాపారుల పత్రిక అంతటితో ఆగలేదు. "ఒక వేళ పాలసీ మార్పు పేరుతో కమ్యూనిస్టులు రహస్య కుట్రరాస్తు చర్యలను ప్రారంభించితే ప్రభుత్వం ధైర్యంతో అణచివేయాలని" సలహా యిస్తూంది. తప్పుడు ఆరోపణలు చేసి, ఆ మైకంలో గణం పూనినట్లుగా ప్రభుత్వానికి సలహా యివ్వడానికి తయారవడం సుస్పష్టం.

సత్యంపై ఏమాత్రం గౌరవమున్నా ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక తన తప్పుడు ఆరోపణలను వెంటనే ఉపసంహరించుకోవాలి. అదేవిధంగా వాస్తవాన్ని తెలుసుకొని సంజీవరెడ్డి గారు తమ ఆరోపణలను ఉపసంహరించుకోవాలి.

ఆంధ్రప్రజల చైతన్యమింతా ఆంధ్ర కమ్యూనిస్టులకు సంపూర్ణ విశ్వాసముంది. గత జనరల్ ఎన్నికలలో సంజీవరెడ్డిగారినీ, కాంగ్రెసు మంత్రులందరినీ ఓడించినట్లుగానే ఆంధ్ర దేశ శ్రేయస్సుకు విరుద్ధంగా పనిచేసే వారందరినీ యిక ముందుకూడా ఆంధ్ర ప్రజలు ఓడించుతారు. ప్రజా శ్రేయస్సుకూరకు కృషి చేసే ప్రజా స్వామ్యవాదులకు, కమ్యూనిస్టు పార్టీకి అఖండ విజయం చేకూర్చగలరు.

స్వేచ్ఛాపూర్వకంగా ఎన్నికలు జరిగితే ప్రజలు ఆంధ్ర రాష్ట్రంలో తమ ప్రభుత్వాన్ని స్థాపించుకొంటారు. ఈ విషయంలో ఆంధ్ర కమ్యూనిస్టులకు పూర్తి నమ్మకముంది. ప్రజల విశ్వాసాన్ని కోల్పోయినవునే సంజీవరెడ్డి, గోయంకా లాంటివారు గోబెల్సులాగా, కమ్యూనిస్టులపై అభాండాలు వేస్తున్నారు. ప్రజలకు దూర మయ్యేకొలదీ యిట్టి అసత్యారోపణలతో తయారవుతున్నారు. కాబట్టి ఆంధ్ర ప్రజాసీకమంతా తగు జాగ్రత్త వహించుతారని ఆశించుతున్నాము.

చైనాకు కీలక వస్తువుల ఎగుమతిపై నిషేధం

ఐక్యరాజ్యసమితి తీర్మానాన్ని ఇండియా అంగీకరించలేదని నెహ్రూ పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, మే 6

చైనాకు కీలకవస్తువుల ఎగుమతిని నిషేధించాలని 1951 మే 18 న ఐక్యరాజ్యసమితి చేసిన తీర్మానాన్ని ఇండియా అంగీకరించ లేదని ప్రధాని నెహ్రూ నేడు స్టేట్స్‌మన్స్‌లో పునరుద్ఘాటించారు.

ఈ సందర్భంలోనే చైనాతో వ్యాపారం చేస్తున్న సాకల విషయమై అమెరికన్ సెనేట్ సభ్యుడు మెకార్తీ సాగిస్తున్న విచారణకు భారతప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడంలేదని నెహ్రూ స్పష్టంచేశారు. (ఈవార్త "విశాలాంధ్ర" నిన్ననే ప్రకటించింది. సం॥)

శ్రీ గోవింద రెడ్డి గారి ప్రశ్నకు నెహ్రూ సమాధానం చెబుతూ, చైనా వస్తువులతో వ్యాపారంపై నిషేధాన్ని ఎట్టిగా అమలుజరిపే విషయంలో బ్రిటిష్ ప్రభుత్వం ఇండియా ప్రభుత్వానికి ఒక వర్తమానంపంపిందని, అయితే తిరిగి మేము బ్రిటిష్ ప్రభుత్వం ఈ విషయమై వత్తిడి చేయలేదని తెలిపారు.

మరొక ప్రశ్నకు జవాబు చెబుతూ వీనిపై బ్రిటిష్ ప్రభుత్వానికి జవాబు పంపవలసిన అవసరం కలగ లేదని ప్రధానమంత్రి అన్నారు. "అయితే ఈ విషయంలో ఇంతకూ విధానం అలి స్పష్టంగా వుంది. చైనాకు కీలక వస్తువుల సరఫరాను నిషేధించాలని ఐక్యరాజ్యసమితి మే 18, 1951 న చేసిన తీర్మానాన్ని ఇండియా అంగీకరించలేదు. అదే విధానాన్ని ఇప్పటికికూడా ప్రభుత్వం అనుసరిస్తూ వుంది. ఏ విదేశంతోనూ వ్యాపారాన్ని నిషేధించే విధానాన్ని ఇండియా ప్రభుత్వం అంగీకరించదలేదు." అన్నారు.

ఈ జవాబు తయారైన తర్వాత ఇండియా తరపున బ్రిటిష్ ప్రభుత్వానికి లాంఛనంగా ఒక సమాధానం పంపబడిందని కూడా నెహ్రూ చెప్పారు.

ప్రశ్న : ఐక్యరాజ్య సమితి తీర్మానంతో నిమిత్తం లేకుండా, ఇండియా చైనాల మధ్య వ్యాపారం యథావిధిగా సాగుతున్నదని చెప్పగలరా?

నెహ్రూ : ఇండియా, చైనాలమధ్య ఎప్పుడూగాని ఎక్కువగా వ్యాపారం జరగలేదు. కొన్ని వస్తువులు మేము కొనడమో, అమ్మడమో జరిగింది. ఇకమీదట కూడా దీనిని కొనసాగించాలని మా వుద్దేశ్యం. వీది ఏమైనా, ఈ విషయంలో మేము ఎవ్వరి ప్రభావానికి లోను కావడంలేదు.

సి. జి. కె. రెడ్డి: అమెరికన్ సెనేట్ సభ్యుడు మెకార్తీ నాయకత్వాన సెనేట్ కమిటీ సాగిస్తున్న విచారణ వార్తలను ప్రధాని దృష్టికి తీసుకు రాదలచాను. మన దేండా క్రింద చైనాతో వ్యాపారం సాగిస్తున్న సాకల విషయంకూడా వారు విచారిస్తున్నారు. పరోక్షంగా చైనా మన వ్యవహారాల్లో ఇలాంటి విచారణలు వాంఛనీయమేనా?

నెహ్రూ : ఈ వార్తను నేను చూడలేదు. అయితే, మెకార్తీ విచారణలకుగాని, సెనేట్ కమిటీ రిపోర్టుగాని మేము ఎట్టి ప్రాధాన్యత ఇవ్వబోమని స్పష్టంచేస్తున్నాను. (1952లో "కమ్యూనిస్టేతర" రాజ్యాలకు చెందిన 193 నౌకలు చైనాతో వ్యాపారం చేశాయని మెకార్తీకమిటీ పేర్కొన్నది. వీటిలో 99 బ్రిటిష్ జెండా గల నౌకలు. రెండు భారత పతాకం గలవి.)

తూర్పు దేశాలతో ఇండియా వర్తకాన్ని పెంచేందుకు చర్చలు

సింగపూర్, మే 6

బర్మా, సయాం, మలయా, ఇండోనీషియా దేశాల్లోని భారత ప్రభుత్వ వర్తక ప్రతినిధులు ఇక్కడ సమావేశమై, తూర్పుదేశాల్లో ఇండియా సరకుల అమ్మకాన్ని పెంపొందించేందుకు మార్గాలను చర్చించారు. ఇలాంటి సమావేశం జరగడం ఇదే మొదటి సారి.

భారత ప్రభుత్వ వర్తక శాఖ సంయుక్త కార్యదర్శి ఈ సమావేశానికి అధ్యక్షత వహించాడు.

బనపనార, టీ, చేపలు బట్టలను ఎక్కువగా ఎగుమతి చేయడం గురించి చర్చలు జరిగినట్లు తెలుస్తూండి. మిల్లు బట్టల వ్యాపారంలో జపాను, ఇంగ్లాండుల పోటీని తట్టుకోవాలంటే, నాణ్యాన్ని ఇంకా పెంచి, ధర తగ్గించవలసి ఉంటుందని అనుకొన్నారు.

మావ్ మావ్‌ను అణచడానికి అదనపు ధనం

నైరోబీ, మే 6

మావ్‌మావ్ ఉద్యమాన్ని అణచడానికి మరో పది లక్షలపౌండ్లను ఖర్చు పెట్టడానికి శాసనసభ అనుమతిని కోరబోతున్నట్లు కెన్యా ప్రభుత్వ ఆర్థిక మంత్రి తెలియజేశాడు.

గత ఆక్టోబరునుంచి నెలకు 20 వేల పౌండ్లుఖర్చు అవుతున్నదని అన్నాడు. గత రెవిన్యూ ఆదాయం 86 లక్షలలోను 30 లక్షలను ఖర్చు పెట్టడానికి ఇదివరలోనే ఆర్థిక పంతి నిశ్చయించాడు.

కటకం, మే 6

చైనా ఆస్ట్రేలియాలు మొదలైన ఆర్థిక యాపీయా దేశాలకు ఇండియా నుండి రేడియో ప్రోగ్రాములు ప్రసారం చేసే నిమిత్తం ఢిల్లీలో ఒక పెద్ద రేడియో స్టేషను నిర్మించడానికి భారత ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ స్టేషను కటకం, భువనేశ్వరాలకు మధ్యలో ఒకచోట వుంటుంది. త్వరలోనే ఈ స్టేషను నిర్మాణ కార్యకలాపాలు ప్రారంభమవుతాయి.

ఉరుములు-మెరుములు

"రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న ఆంధ్రమంత్రులు ఆంధ్రదేశ భవిష్యత్తును విస్మరించారు. సరే, తమ రాజకీయ భవిష్యత్తు మైతం ఫణంగా ఒడ్డి వర్తమానాన్ని ఆరాధిస్తున్నారు."

(తెలుగు స్వతంత్ర సంపాదకీయం)

'పదవుల గుద్దులాట' రాజకీయం అంధకారంగా ఉన్న తర్వాత వర్ణమానాన్ని ఆరాధించకపోవడమెట్లా అంటారు స్వామీ!

♦ ♦ ♦

"ఈ చికటినుండి పరిష్కారములను తిరిగి పొలుగులోకి తీసుకురాగల్గేది ప్రజలు కాని ప్రలోభాల కీలు బొమ్మలైన నాయకులు కాదు."

—(ఆజే సంపాదకీయం)

చరిత్ర చెప్పే ఈ సత్యాన్ని 'ప్రలోభాల కీలు బొమ్మలు' గుర్తించవు లెండి!

♦ ♦ ♦

"కనుక రాజకీయ శ్రేయస్సును దృష్టిలో ప్రతి పక్షంలోని కమ్యూనిస్టులతో కొజ్జాకు దిగక కనీసం వచ్చే ఎన్నికల వరకైనా ప్రజా పరిపాలన జరిగేటట్లు చూసుకోవాలి."

—(కాంగ్రెసు నాయకులకు తెలుగు స్వతంత్ర - గొరీశంకర్ గారి హితవు)

వచ్చే ఎన్నికల వరకు ప్రజా పరిపాలన - ఆ తర్వాత? కమ్యూనిస్టులతో కొజ్జాకుదిగి ప్రజా వ్యతిరేక పరిపాలనా? గత ఎన్నికల్లో కాంగ్రెసు నాయకులకు ప్రజలు చేసిన పరాభవం జ్ఞాపకంలేదా గొరీశంకరులవారికి?

♦ ♦ ♦

"ప్రజలు నామాట శిరసావహిస్తారు. నేనే చారిమనోభావాలను ప్రతిబింబించే అద్దాన్ని, అని ఏ నాయకుడైనా అనుకుంటే మాత్రం పొరపాటు ఆయనదే కాని ప్రజలదికాదు."

(ప్రజా పత్రిక తరంగాలు)

ప్రకాశంగారు మినహా అని ప్రక్కన చేర్చలేదేమి?

♦ ♦ ♦

"ఎరువుల కొనుగోలులో అధికారుల అవినీతి" (దినపత్రిక వార్త)

లందగొండి తనానికి 'ఎరువులు' బాగాపేరి పోషించే కాంగ్రెసు మాయా ములో ఇది అబ్బురమా?

♦ ♦ ♦

"పాట్టి శ్రీరాములు నిర్యాణసంగ్రహంలో జరిగినసభలో 144 సెక్షన్ ఉల్లంఘించి నేరంక్రింద కాకినాడలో 7 గురు ప్రముఖులపై కేసులు."

—(ఒక వార్త)

కాంగ్రెసుమార్కు డెమోక్రసీలక్షణ మేమిటో ఈ ప్రముఖులకు 6 నెలలతర్వాత నైనా చూపించాలన్న కాంగ్రెసు ప్రభుత్వ కుతూహలం కాబోలు!

♦ ♦ ♦

"రాజకీయ బాధితుడుగా నాకు యిచ్చిన 15 ఎకరాల భూమిని వదులుకున్నాను."

—మంత్రి నాయకంటి శంకరరెడ్డి గారి ప్రకటన.

"ఈ కేటాయింపు రద్దు చేసినట్లు కలెక్టరు నాకు తెలియ జేయగా నేను అంగీకరించాను"

(అదే ప్రకటనలో మంత్రిపత్తములు)

అల్లెప్పీ పీచు కార్మికుల సమ్మె

ఎల్లెప్పీ, మే 6

మలబారు పీచు పరిశ్రమ కేంద్రమైన ఎల్లెప్పీలో 4 వ తేదీ నుండి పీచు కార్మికులు సమ్మె చేస్తున్నారు.

ఇల్లు కట్టిన పుర్నాడే చిల్లులు:

ప్రభుత్వభవన నిర్మాణంపై ప్రజాసభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, మే 5

కలకత్తాలో ఇటీవలనే ప్రభుత్వం నిర్మించిన బంకశాల, ఇంజనీరింగ్ కాలేజి భవనాలపీటులు వారినసంతి గురించి నేడు ప్రజాసభలో ప్రస్తావన వచ్చింది.

శ్రీ ఆండ్ర అడిగిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ రెండు భవనాలూ పీటులు వారినమాట నిజమేకాని అంతమాత్రాన వాటికి ప్రమాద మేమీ వాటిల్లబోదని నిర్మాణశాఖ ఉపమంత్రి శ్రీ బర్గోహాయన్ అన్నారు.

భవనానికి ఉపయోగించిన పదార్థాలు సంకోచ వ్యాకోచాలకు తట్టుకోలేక పోవడంవల్ల, అవి నిర్మించిన భూమిగట్టి కాకపోవడంవల్లా పీటలు వారడం సంభవించిందని కూడా ఆయన తెలియ పరిచారు.

శాస్త్రి ట్రిబ్యునల్ అవార్డు

అభివృద్ధి నిరోధకమైనదని శ్రీ యస్. ఏ. డాంగే విమర్శ

బొంబాయి, మే 7

శాస్త్రి ట్రిబ్యునల్ అవార్డు అభివృద్ధి నిరోధకమైనదని, సేవా అవార్డువల్ల బ్యాంకు ఉద్యోగులకు కల్పించబడిన ప్రధాన పౌకర్యాలను అది రద్దుపరుస్తుందని అఖిల భారత బ్రేడ్ యూనియన్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. ఏ. డాంగే ఒక ప్రకటనలో విమర్శించారు.

ఈ వార్డువల్ల బ్యాంకు ఉద్యోగులకు ఎక్కువ పని గంటలు, జీతంలోను, కరువు బత్తెంలోను కోతలు కల్పించబడటమే కాక, మొత్తం 60 వేలమంది ఉద్యోగులలోను రెండువేలమందిని పని నుండి తొలగించే ప్రమాదం వుందని కూడ ఆయన హెచ్చరించారు.

శాస్త్రి అవార్డు ఆశించినట్లు, అది జాతీయ ఆర్థిక విధానానికిగాని, ప్రజా జీవితానికిగాని ఏ విధంగానూ తోడ్పడ దని, వై పెచ్చు పెద్ద పెద్ద విదేశ మారకం బ్యాంకులకు, ఇండియాలో పెద్ద గుత్త పెట్టుబడిదారులైన బ్యాంకర్లప్రయోజనాలే అధిక లాభాలు సమకూరుస్తుందని ఆయన అన్నారు.

బ్యాంకు ఉద్యోగులు సంఘటితపడి అభివృద్ధి నిరోధకమైన ఈ అవార్డును ఎదిరించడానికై తగినచర్య తీసుకోవాలని శ్రీ డాంగే అన్నారు. ఈ సందర్భంలో వారు సాగించే ప్రతి పోరాటానికి అఖిల భారత బ్రేడ్ యూనియన్ కాంగ్రెసు సౌభ్రాతృత్వ సహకారం లుంటాయని కూడ ఆయన చెప్పారు.

ఐ.రా.స. ప్రణాళికలో "వీటో" సూత్రానికి నెహ్రూ సమర్థన

అగ్రరాజ్యాల మధ్య తగాదాలు యుద్ధానికి దారితీయకుండటానికిఅవసరమనివివరణ

న్యూఢిల్లీ, మే 6

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి పదవికి శ్రీమతి విజయలక్ష్మి పండిట్ పేరు ప్రతిపాదించబడిన విషయం నేడు స్టేట్స్‌మన్స్‌లో ప్రస్తావనకు వచ్చిన సందర్భంలో "వీటో" సూత్రాన్ని ప్రధాని నెహ్రూ సమర్థించారు.

శ్రీ సి. గోపాలక్రిష్ణా రెడ్డిగారి ప్రశ్నకు ప్రధాని పార్లమెంటరీ కార్యదర్శి శ్రీమతి లక్ష్మీమీనన్ సమాధానం చెబుతూ, సోవియట్ ప్రతినిధి శ్రీమతి విజయలక్ష్మి పేరును తనంతట తానే ప్రతిపాదించాడన్నారు.

ఈప్రశ్నలకు నెహ్రూ సమాధానం చెబుతూ, శ్రీమతి పండిట్ పేరు ప్రతిపాదించ బడకముందు ఐక్యరాజ్య సమితి కార్యదర్శి పదవికి ఎవరు ఎన్నిక కావాలని ఆక్కడ వివిధ సంప్రతింపులు జరిగాయన్నారు.

ఇంకా ఇలా అన్నారు:

"పరిణామవ్యక్తిని ఎన్నుకోవడం కష్టతరంగా పరిణమించింది. వివిధ ప్రతినిధవర్గాలు సూచించిన పేర్లలో విజయలక్ష్మి పేరుకూడ వుంది. ఈపేరు భారత ప్రభుత్వానికి అంగీకారమేనా అని మమ్ములను అడిగారు. ఈ పదవికి ఎన్నిక కావడానికి ఇండియా ఎట్టి ప్రయత్నం చేయబోదని, అయితే ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ అంగీకరిస్తే, ప్రతిష్టంభనను తొలగించడానికి దీనిని ఒక సూచనగా మేము పరిగణించగలమని తెలియజేశాము. ఈ విషయాన్నే వివిధ ప్రతినిధివర్గాలకు స్పష్టంచేశాము.

భద్రతా సమితిలోకూడా శ్రీమతి విజయలక్ష్మి పేరును ఎవ్వరూ లాంఛనంగా ప్రతిపాదించలేదు. కాని ఆమె పేరును గురించి చర్చించవచ్చునని సోవియట్ ప్రతినిధి సూచించాడు. అంతట ఈ సూచననైనా వెంటనే వోట్లు తీసుకోవాలని మిగతా ప్రతినిధులన్నారు. తాను ఒక పేరు మాత్రమే సూచించానని, ఇంకా ఏవైనా పేర్లు వస్తాయేమోచేచివరాడాలని సోవియట్ ప్రతినిధి అన్నాడు. అయితే ఇతరులు కోరినంతవరకు వెంటనే వోటింగు జరపబడింది. మా ప్రతినిధినిగాని, ఇండియా ప్రభుత్వాన్నిగాని అభిప్రాయం అడగటానికి అప్పుడ్కోవ్ వ్యవధిలేదు. ఆదళాలో ఓటింగు త్వరితగతిగా సాగించబడింది."

ప్రశ్న : సోవియట్ సూచనను అంగీకరించడాన్నిబట్టి ఐక్యరాజ్యసమితి ప్రణాళికలోని "వీటో" సూత్రాన్ని పరోక్షంగా ఇండియా ప్రభుత్వం ఆమోదించినట్లేనా?

నెహ్రూ : పరోక్షంగా అంగీకరించటమన్న సమస్యేలేదు. ఐ. రా. స. ప్రణాళికలోని అన్ని అంశాలను మేము అంగీకరించలేకపోవచ్చు. అయినా ప్రణాళికను మేము అంగీకరించే వున్నాము. ప్రపంచ సమస్యలపై అగ్రరాజ్యాల మధ్య ఏకగ్రీవాభిప్రాయం ఉండాలనే ఉద్దేశ్యంతో "వీటో" సూత్రం పొందు పరచబడింది. అగ్రరాజ్యాలమధ్య ప్రతి చిన్న తగాదా ప్రపంచయుద్ధానికి దారి తీయకుండా వుండే నిమిత్తం ఈ పద్ధతి సూచించబడింది. అదే విధంగా అంగీకరించబడిందికూడా.

వియత్నాంలో ప్రజా సేనల విజృంభణ

హాంకాంగ్, మే 7

ఉత్తర వియత్నాంలో, హానోయ్ నగరానికి దక్షిణాన నూడిన్ అనేపోర్టు వియత్‌మిన్ ప్రజాసేనలు విజృంభించాయి.

ఈ రంగంలోని సైదానాల్లో వియత్‌మిన్ సేనలు సరికొత్త విజయాలు సాధించాయని సవియేనా వార్తా సంస్థ ప్రకటించింది.

విమాన కంపెనీల బిల్లుపై ప్రజాసభలో చర్చ

పరిశ్రమలను జాతీయం చేయడంలో ప్రథమ ప్రధానచర్యగా మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మే 6

పరిశ్రమలను ప్రభుత్వం జాతీయం చేసే విధానంలో విమానకంపెనీలను జాతీయం చేసే కార్యక్రమాన్ని ప్రథమ ప్రధాన చర్యగా కేంద్ర ప్రభుత్వ రహదారుల శాఖామంత్రి శ్రీ జగజీవన్‌రామ్ నేడు ప్రజాసభలో పేర్కొన్నారు.

సిఫార్సుల సంఘంచే నివేదించబడిన విమాన కంపెనీలను జాతీయం చేసే బిల్లుపై చర్చను ప్రారంభిస్తూ శ్రీ జగజీవన్‌రామ్ పై విధంగా చెప్పారు.

విమాన కంపెనీలను నిర్వహించడానికి ఒక కార్పొరేషన్ ఉండాలా రెండు ఉండాలా అన్న సమస్యను శ్రీ జగజీవనరామ్ ప్రస్తావించి ఇలా అన్నారు:

ప్రథమ పంచవర్ష ప్రణాళికలో ప్రణాళికా సంఘంవారు జాతీయ, అంతర్జాతీయ రెండు సర్వీసుల నిర్వహణకు ఒక కార్పొరేషన్ ఉండటం సరిపోతుందని సూచించారు. ఆ తరువాత సమస్యను వివరంగా పరిశీలించిన తరువాత మొదటి దశలో రెండు కార్పొరేషన్‌లు ఉండటం లాభదాయకమనే అభిప్రాయానికి రావడం జరిగింది, ఈ సమస్యను మంత్రివర్గంకూడా చర్చించింది. ఈ చర్చలో ప్రణాళికా సంఘ సభ్యులుకూడా పాల్గొన్నారు. ప్రారంభంలో రెండు కార్పొరేషన్‌లు ఉండాలనే అభిప్రాయానికి ఏకగ్రీవంగా వచ్చాము.

రెండు కార్పొరేషన్‌లు చరిత్రైన పద్ధతిలో పని చేయడం ప్రారంభించిన తరువాత రెండు కార్పొరేషన్‌లు కలిపి వేసే సమస్యను గురించి ఆలోచించవచ్చునని తెలియజేశారు. మిగిలిన అగ్రిపెట్టెల ఉత్పత్తిదారులు 176,902 ప్యాకెట్లు తయారు చేశారనిచెప్పారు.

"వింకో"లో 240 లక్షల పెట్టుబడి వుందని, ఇంగ్లండులో భారతీయుల భాగం 116 లక్షలు వుందని మంత్రి చెప్పారు. కంపెనీకి ఉన్న 9 మంది డైరెక్టర్లలో 6 గురు భారతీయులని తెలుస్తున్నదన్నారు.

వింకో గుత్తదారీ స్వరూపం దృష్ట్యా ప్రభుత్వం ఆ పరిశ్రమను జాతీయం చేసే విషయాన్ని ఆలోచించిందాఅని దివాన్ చమన్‌లాల్ ప్రశ్నించారు.

కార్మార్కర్ జవాబు చెపుతూ, అగ్గిపెట్టెల పరిశ్రమలోవున్న చిన్న ఉత్పత్తిదారులకు సహాయం చేయటానికి ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని అయితే ఆ పరిశ్రమలో గుత్తదారీ స్వరూపాన్ని తొలగించే సమస్య కొంత కాలం వేచివుండాలని చెప్పారు.

'రంగాగారి పార్టీ భూస్వాములప్రతినిధి'

కాజ, మే 6

రంగాగారి లోక్‌పార్టీగాని, ప్రజా సోషలిస్టుపార్టీగాని ప్రజా శ్రేయస్సు కొరకై ఏవిధమైన కార్యక్రమం కల్గి ఉండే పార్టీలుగావు. భూస్వాముల ప్రయోజనాలు కాపాడుటే ఈ పార్టీల కార్యక్రమం అని 2 వ తేదీన ఇక్కడ జరిగిన 4000 మంది సభలో బిళాలాంధ్ర ప్రజానాయకులు శ్రీ సుందరయ్యగారు ఉపన్యసించారు. భూస్వామ్య విధానం రద్దుచేసి దున్నే వానికే భూమి ఇచ్చినప్పుడే కరువు కాటకాలు దరిలగిపోతాయి అన్నారు.

గ్రామంలోని గౌడ, రెడ్డి కులాల తగాదాలను భూస్వాములు తమ స్వప్రయోజనాల కోసం రేచ్చ గొడుతున్నారని, ఆతగాదాలలో బీదవారు యిరుక్కు వద్దని వుద్బోధించారు. సభానంతరం గ్రామ నాట్యమండలి వారు ఆల్లూరి సాటిక ప్రదర్శించారు.

విలువనూ పరిగా ఆంచనా వేసేందుకు గాను రెండు కమిటీలను నియమించాలనే అభిప్రాయాన్ని కూడా వెలిబుచ్చారు.

శ్రీమతి సుసామస్వేన్ (కాంగ్రెస్-మీహారు) కార్పొరేషన్‌లో ఒక స్త్రీ సభ్యురాలు కూడా ఉండాలని సూచించారు.

శ్రీ యస్. సోమన (కాంగ్రెసు - కూర్గు) మొట్టమొదట రెండు కార్పొరేషన్‌లుగానే ప్రారంభమై తగినంత అనుభవం సంపాదించిన తరువాత రెండింటినీ కలిపివేయవచ్చునన్నారు.

శ్రీ సి. పి. మాథ్యూ (కాంగ్రెసు - కేరళ) ఎయిర్ ఇంటర్‌నేషన్‌లో ప్రభుత్వం యిప్పటికే నూటికి 51 వాటాలపై కంట్రోలును కలిగి ఉన్నప్పుడు ఆకంపెనీని జాతీయంచేయవలసిన అవసరం వీముందని ప్రశ్నించారు. ప్రస్తుతానికి స్వదేశ సర్వీసులను మాత్రం జాతీయంచేస్తే సరిపోతుందని సూచించారు.

శ్రీ జుస్‌జూస్‌వాలా (కాంగ్రెసు-వీహార్) కార్పొరేషన్ పరిపాలనకు ఉద్యోగులను ఎంపికోవడంలో జాగ్రత్తతీసుకోవాలని సూచించారు.

శ్రీ కె. ఏ. దామోదర మీనన్ (పి. యస్. పి - మద్రాసు) ప్రభుత్వం మొదట ఒక కార్పొరేషన్‌తో ప్రారంభమై అనుభవంలో అవసరమనుకుంటే అప్పుడు రెండు ప్రారంభించవచ్చునని సూచించారు. కాన్ మెడ్యూల్టు విమాన సర్వీసులను కూడా జాతీయం చేయాలని శ్రీ మోవన్ సూచించారు.

సభ వేటికి వాయిదా పడింది.

మరో కొరియా సృష్టికి అమెరికా ఆరాటం

లావోస్‌లో జోక్యానికి ఐ. రా. స. ఆమోద ముద్ర సంపాదించేందుకు ప్రయత్నాలు

వాషింగ్టన్, మే 6

లావోస్‌లో ఈనాడు సాగుతున్నది వియత్‌మిన్ దురాక్రమణే అని ఆరోపిస్తూ, ఈ సమస్యను ఐక్యరాజ్యసమితి ఎటుట పెట్టాలని అమెరికా ప్రభుత్వానికి సిఫారసుచేస్తూ, సెనేటు విదేశాంగ శాఖ సబ్‌కమిటీ ఈవేళ తీర్మానించింది. ఈ సబ్‌కమిటీ సభ్యులు ఇటీవలనే ఇండోచైనాలో పర్యటించి వచ్చారు.

లావోస్ సమస్యను ఐక్యరాజ్యసమితి ఎటుట పెట్టాలనే విషయం గురించి తక్కిన మిత్రదేశాలతో అమెరికా సంప్రతింపులు జరుపుతూరాదని అమెరికా విదేశాంగమంత్రి డల్లెస్ తెలిపాడు.

ఆగ్నేయాసియాలో ఏర్పడిన కొత్త ఉపద్రవం ప్రాన్సు, సయాం, ఇండోచైనాలకుప్రత్యక్షంగాసంబంధించినదని, ముఖ్యంగా వాటి అవసరాలను గురించి ఆలోచిస్తున్నామని అన్నాడు.

కాని, లావోసు మరొక కొరియాగా చేయడానికి ప్రేరించి ప్రభుత్వం చాల వెనుకాడుతూందని పాత్రికేయ వార్తలు.

అక్కడి పోరాటాన్ని అంతర్జాతీయంచేస్తే, అసలుకే ముప్పువస్తుందని అమెరికా భయం.

హైదరాబాదు ప్రభుత్వ ద్వంద్వ విధానం

వారంట్లు లేని కమ్యూనిస్టు నాయకుల అరెస్టుపై శ్రీ బద్దం ఎల్లారెడ్డి తీవ్ర నిరసన

హైద్రాబాద్, మే 6

"తెలంగాణా కమ్యూనిస్టు నాయకులపై అరెస్టు వారంటులు లేవని శాసనసభలో హోం మంత్రి బిందూ ప్రకటన చేసిన అనంతరం అజ్ఞాతవాసంనుండి బైటకు వచ్చిన కమ్యూనిస్టు నాయకులను ప్రభుత్వం అరెస్టు చేస్తోంది. ప్రభుత్వం అనుసరిస్తూన్న ఈ ద్వంద్వ విధానాన్ని తీవ్రంగా నిరసిస్తూ పార్లమెంటు సభ్యులూ, తెలంగాణా కమ్యూనిస్టు నాయకులూ అయిన శ్రీ బద్దం ఎల్లారెడ్డిగారి విధంగా ప్రకటన చేస్తున్నారు:

"కరీంనగర్ కమ్యూనిస్టునాయకులు శ్రీ అమృతలాల్, రాకూర్ శ్యామసుందర సింగులను వారి తాత్కాలిక నివాసమైన శాసన సభ్యుల భవనంలో పోలీసులు మే 2వ తేదీ రాత్రి అరెస్టు చేశారు.

"వీరిపైన అరెస్టువారంట్లు లేవు అని ప్రభుత్వం ప్రకటించిన మీదట వీరు అజ్ఞాతవాసాన్ని విరమించి బైటకు వచ్చారు. వారంట్లు లేవనగా అజ్ఞాతవాసం నుండి బయటకువస్తే వారిని అరెస్టుచేయము అని ప్రభుత్వం శాసన సభలో ప్రకటించింది. అంతేకాదు, ఇప్పుడు అరెస్టు అయిన ఈ యిద్దరిపైనా కేసులుకూడా లేవని హోం మంత్రి ప్రకటించారు. రాకూర్ శ్యామసుందర సింగుపైన వారంటు లేదని, అమృతలాల్‌ను అరెస్టుచేయము అని కూడా ఆయన ప్రకటించారు. ఈ ప్రకటనలన్నీ జరిగిన అనంతరంకూడా వీరిని బైటికిరాగానే అరెస్టుచేయడం వల్ల ప్రభుత్వ ప్రకటనలో నిజాయితీ అసలే ఏకోశానా లేదని తేలుతోంది.

"వీరిని అరెస్టు చేసిన విధానం చూస్తే ప్రభుత్వం ప్రతీకార చర్యలకు పూనుకున్నదనే అనుమానం కలగక మానదు.

"వీరు నాతో మాట్లాడుతూండగా వీరిని అరెస్టు చేశారు. ముందు పోలీసు అధికారులు మాయింటినిచుట్టుముట్టారు. తర్వాత కొంతమంది పోలీసు అధికారులు రివాల్వర్లు చూపిస్తూ ఆనమ్మకానా లేకుండా ఇంట్లో చొరపడ్డారు. వారు కొనకు అరెస్టు వారంట్లు కూడా చూపలేదు.

"ఇటీవలనే హుజూరు నగరుకు చెందిన శ్రీ మాధవరావు, ముల్కయ్య, మొందలైన వారిని కూడా ప్రభుత్వం ఇలానే అరెస్టు చేసింది.

"సాయుధ పోరాటాన్ని విరమించుకొని, ఆయుధాలన్నింటినీ ప్రభుత్వానికి అప్పగించిన మీదటకూడా ఇలాంటి అరెస్టులు జరుగుతున్నాయంటే, రాష్ట్రంలో శాంతియుత వాతావరణం నెలకొనడంకాని, ప్రజలు శాంతియుతంగా తమ కార్యకలాపాలు చేసుకోవడంకాని ప్రభుత్వానికి ఇష్టంలేదని తేలుతోంది.

"ప్రభుత్వం అనుసరించే ద్వంద్వ విధానాన్ని తీవ్రంగా నిరసించాలని పౌరస్వత్వాలు రాష్ట్రంలో నెలకొల్పేట్లు ఒత్తిడితేవాలని ప్రజాస్వామ్యవాదులందరికీ నేను విజ్ఞప్తి చేస్తున్నాను. (వి. వి.)

ప్రజానాయకులపై కేసులు రద్దు కావాలి

శ్రీముత్తయ్య ప్రకటన

పెద్దపల్లి, మే 5

హైద్రాబాద్‌లో అరెస్టుచేయబడిన సిరిసిల్ల కమ్యూనిస్టు కార్యకర్తలు శ్రీ అమృతలాల్, రాకుర్ శ్యామసుందర సింగ్‌గార్లను వెంటనే విడుదల చేయాలని పెద్దపల్లి శాసన సభ్యులు శ్రీఎల్. ముత్తయ్య, తాలూకా రైతుసంఘం కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. చారి, పెద్దపల్లి పి. డి. ఎఫ్. కార్యదర్శి శ్రీ అమర భారతిగార్లు ఒకప్రకటన చేస్తున్నారు.

అసెంబ్లీలో కేసులు లేవని ప్రకటించి, ఆ మాటలపై బయటకు వచ్చిన వారిని పట్టుకొని ప్రభుత్వం కేసులు పెట్టడం అతినీచమయిన చర్యయనివారు తమ ప్రకటనలో ఖండించారు.

రామచంద్రాపురంలో అగ్నిప్రమాదం

40 వేల రూపాయల ఆస్తి నష్టం

సూర్యాపేట, మే 2

ఏప్రిల్ 28 వ తేదీన సూర్యాపేట తాలూకా రామచంద్రాపురం గ్రామములో పగలు 2 గంటల వేళ నిప్పు అంటుకొని 46 ఇండ్లు తగులబడిపోయాయి. నష్టం 40 వేలకు తక్కువ గాకుండా వుంటుందని వూహించబడింది.

నష్టపడిన వారికి సహాయం కొరకై రైతుసంఘం ప్రభుత్వాన్ని కోరగా రప్యా పంపిన సహాయంనుంచి 2 బస్తాల ధాన్యమునూ, 20 రూపాయలనూ ఇచ్చారు.

పోలీసు కాన్‌స్టబుల్ దొంగతనం

పాపటపల్లిలో జరిగిన ఘటన

భువనగిరి, మే 4

ఏప్రిల్ 30 వ తేదీ రాత్రి ఎనిమిది గంటల వేళ పాపటపల్లి పోలీసు స్టేషన్‌కు ఎదురుగావున్న సంగెపు నాగభూషణం అనే వ్యాపారి కొట్టులో తాళాలు పగులకొట్టి మహ్మద్ సుభాన్ అనే పోలీసు కానిస్టేబుల్ సరుకులను అపహరించాడు. ఇంటివారి కేకలతో స్టేషన్‌లోవున్న పోలీసులు పరుగెత్తి సుభాన్‌ను పట్టుకొన్నారు. ఆతని ఇంట్లో దొంగిలించిన వస్తువులు దొరికాయి. కానిస్టేబుల్‌ను అరెస్టు చేశారు. ఆతడిటువంటి దొంగతనాలను ఇదివరకు కూడా ఎన్నోచేసినట్లు చెప్పబడుతూంది. సుభాన్‌ను సస్పెండు చేశారు.

"ఎర్రజండాల"పై నిషేధం

హైదరాబాద్, మే 5

శ్రీ గంగినేని వెంకటేశ్వరరావుగారు రచించిన "ఎర్రజండాలు" అనే గ్రంథాన్ని నిషేధిస్తూ నిజాం రాజప్రముఖ్ ఒకఉత్తరువు జారీచేశాడు.

రైల్వే కార్మికుల మధ్య ఐక్యత నిర్మించాలి

పలుచోట్ల రైల్వే కార్మిక సభల్లో తీర్మానాలు

రాజమండ్రి, మే 5

ఎస్. ఐ. ఆర్. లేబరు యూనియన్‌ను ఎం. ఎస్. ఎం. రైల్వే పనివారల యూనియన్‌లో నిలీనీకరణ చేయాలని, అలానేనిజమైనవిక్య సంఘటనకుమిగిలిన యూనియన్లన్నింటిని ఆ ఖిల భారత రైల్వేమెన్స్ ఫెడరేషన్‌లో కలపాలని కోరుతూ మే దినోత్సవ సందర్భంలో రాజమండ్రి రైల్వే కార్మికులు తీర్మానించారు.

సామర్లకోటలో

సామర్లకోటలో మే 2 వ తేదీన జరిగిన రైల్వే కార్మికుల సభలోకూడా పై విధంగానే తీర్మానించారు. సామర్లకోట ట్రాన్స్‌యార్డులో కప్లింగ్ పోర్టర్లను నియమించాలనికూడా తీర్మానించారు.

కొప్పూరులో

పశ్చిమగోదావరిజిల్లా కొప్పూరులో రైల్వేకార్మికులు జరిపిన మేదినోత్సవ సందర్భంలో శ్రీ కూకరాజు, శ్రీరాములు, కరీంఖాన్, మదీన్‌గార్లను ఉపాధ్యక్షులుగా ఎన్నుకొన్నారు. రాజమండ్రి ఏ.డబ్ల్యు.ఇస్ సెక్షన్ ఇంజనీర్ డెబొక్కలంచగొండితనాన్ని నిరసిస్తూను, 16-8-1949 న తీసివేసిన ఇ. పి. ఆర్. కూలీలను యథాలు తీసుకోవాలని కోరుతూ తీర్మానాలు చేశారు. వీటిని తూర్పుగోదావరిజిల్లా రైల్వే కార్మికులు ఐక్యంగా పోరాడి సాధించుకోవాలని ఆ సభలు పిలుపునిచ్చాయి.

సంక్షిప్త వార్తలు

వేల్పూరు

త్వరలో వీర్పడనున్న ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యపట్టణం విజయవాడగానూ, హైకోర్టు కర్నూలులోను వీర్పరచాలని ఆంధ్ర శాసనసభ్యులకు విజ్ఞప్తి చేస్తూ సత్తెనపల్లి తాలూకా వేల్పూరు పంచాయితీ బోర్డు తీర్మానించింది.

ఇందుకూరిపేట

ఇందుకూరిపేట యువజన సంఘ సర్వసభ్యసమావేశం మే 1 వ తేదీన జరిగింది. నూతన సంవత్సరానికి కార్యవర్గం ఎన్నుకోబడింది.

కర్నూలు

కర్నూలుపట్టణ డ్రైవర్ కన్‌డక్టర్ల యూనియన్ జనరల్ బాడి సమావేశం మే 3 వ తేదీన జరిగింది. నూతన సంవత్సరానికి కార్యవర్గం ఎన్నుకొన్నారు.

రాజమండ్రి

'లోకసేవ' అను పక్ష పత్రిక సంపాదకులుగ శ్రీ చెరుకుమిల్లి భాస్కరరావు, పబ్లిషరుగ శ్రీ జుజ్జవరపు అచ్యుత రామన్న నార్లు డిక్లరేషను పొందారు.

ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ శ్రీ శంకరానందాశ్రమంలో 13 వ తేదీనుంచి 19 వ తేదీవరకు శ్రీ శంకర జయంతి సప్తాహ మహోత్సవం జరుగుతుందని గీతావాణి సంపాదకులు తెలుపుతున్నారు.

తాడేపల్లిగూడెం

తాడేపల్లిగూడెం నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు ఈ నెల 2, 3 తేదీలలో మాదల, ముప్పాళ్ళ గ్రామాలలో జరిగిన బహిరంగ సభలలో ప్రస్తుత రాజకీయ పరిస్థితుల గురించి మాట్లాడారు.

నారాయణపురం

బొబ్బిలితాలూకా నారాయణపురం గ్రామ యువజనసంఘం ఆధ్వర్యాన యిటీవల జరిగిన బహిరంగసభలో చేనేత పారిశ్రామికుల దుర్భర పరిస్థితులను పరిష్కరించుటకు ప్రభుత్వం తగు చర్య తీసుకోవాలని కోరుతూ తీర్మానించారు.

రాజోలు

రాజోలు తాలూకా గ్రామోద్యోగీయసంఘ మహాజనసభా వార్షిక సమావేశం శ్రీ నరసింహదేవర సత్యనారాయణగారి అధ్యక్షతను ఇటీవల జయప్రదంగా జరిగింది.

ఇందుపల్లి

కృష్ణాజిల్లా ఇందుపల్లి గ్రామంలో మే 12 వ తేదీనుండి వెంకటరత్నం మెమోరియల్ చెడుగుడి పోటీలు జరుగుతవని ఐక్య యువజన సమితి తెలుపుతోంది.

ఇల్లెందు

తెలంగాణాలో పర్యటిస్తూన్న పంజాబు రైతునాయకుల రాక సందర్భంలో ఇల్లెందు (వరంగల్‌జిల్లా)లో బహిరంగసభ జరిగింది. సభకు శ్రీ కిషన్‌లాల్ అధ్యక్షత వహించారు. సభకు రెండువేలకు పైగా ప్రజలు హాజరయ్యారు.

వినుకొండ

గుంటూరుజిల్లా వినుకొండ ఆహార సరగ్రామాలలో ఆహార ధాన్యాల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ఈ రోజున 1-0-0 కు బియ్యమైతే 11 గిన్నెలు, కొద్రలు వరిగలు 5 సోలలు యిస్తున్నారు. పంటలువచ్చి మూడు మాసాలైనాగడకలేగు. ఇంకా 9 మాసాలకుగాని కొత్తపంటరాగు. అప్పటి వరకు యీ అధిక ధరలకు కొని తినగల తాహతు ప్రజాసామాన్యానికి లేదు. ప్రభుత్వం వెంటనే కరువుపనులు ప్రారంభించి చౌక డిపోలు పెట్టాలని వినుకొండనుండి శ్రీ టి. వి. సత్యనారాయణ వ్రాస్తున్నారు.

దివి

దివి తాలూకా ఆవనిగడ్డ అసుపత్రి పరిస్థితులు అధ్వాన్నంగా ఉన్నాయనీ, డాక్టరుగారు ఎట్టి వైద్య సహాయం చేయకపోగా, మందులుసాపు యాచించినవారి ద్వారా కమీషను సంపాదించుతున్నారని అందుచే ఈ డాక్టరును వెంటనే బదిలీ చేయాలని శ్రీ రేపల్లె నాగేశ్వరరావుగారు అవనిగడ్డనుండి వ్రాస్తున్నారు.

పంచాయితీ ఎన్నికలు

పలు తావులలో ప్రజా ప్రతినిధుల విజయాలు

కాటూరు, మే 3

కృష్ణాజిల్లా కాటూరుగ్రామ మేజరు పంచాయితీ రెండవవార్డులో 2 సీట్లకు యిటీవల ఎన్నికలు జరిగాయి. కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులు శ్రీ నడకుదురు మధుసూదనరావు, శ్రీ ఈమని వెంకట్రామయ్యగార్లు ఆత్యధిక ఓట్లు మెజారిటీతో గెలుపొందారు. (అభ్యర్థుడు, మిగిలిన సభ్యులు పోటీ లేకుండాలోగడ ఎన్నిక అయిన సంగతి విశాలాంధ్ర పాఠకులకు విదితమే.)

అగిసపల్లి

కృష్ణాజిల్లా అగిసపల్లి గ్రామ పంచాయితీ ఎన్నికలు ఏప్రిల్ 30 న జరిగాయి. శ్రీ యలమంచిలి బాలకృష్ణారావుగారు అధ్యక్షులుగాను, శ్రీ జీవరత్నం తనితరులు సభ్యులుగాను ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. పోటీకి ప్రయత్నించిన భూస్వాముల మరొక రైతు-కూలీల ఐక్యతముందు విరమించుకున్నారు.

బొడ్డపాడు

కృష్ణాజిల్లా బొడ్డపాడు గ్రామ పంచాయితీ ఎన్నికలు మే 2 న జరిగాయి. శ్రీ సూర్యదేవర నాగేంద్రబాబు అధ్యక్షులుగాను, శ్రీ జాజుల గంగరాజు తదితరులు సభ్యులుగాను ఎన్నిక అయ్యారు.

పాయకరావుపేట

విశాఖజిల్లా పాయకరావుపేట గ్రామపంచాయితీ ఎన్నికలు యిటీవల జరిగాయి. శ్రీ పెదిరెడ్డి సన్యాసయ్య అధ్యక్షులుగాను శ్రీ దాసరి బుల్లివెంకట్రాజు తదితరులు సభ్యులుగాను ఎన్నిక అయ్యారు.

కొప్పూరు

పశ్చిమ గోదావరిజిల్లా కొప్పూరు మేజరు పంచాయితీ ఎన్నికలు ఇటీవల జరిగాయి. శ్రీ కానుమిల్లి సర్వానాయుడు అధ్యక్షులుగా అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. శ్రీ గాడి పాల్మన్ తదితరులు సభ్యులుగా ఎన్నిక అయ్యారు.

తంగెళ్ల

నెల్లూరు జిల్లా తంగెళ్ల గ్రామ పంచాయితీ ఎన్నికలు యిటీవల జరిగాయి. అధ్యక్ష స్థానానికి పోటీ చేసిన శ్రీ గొబ్బూరి వరదరాజు అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఓడిపోయిన అభ్యర్థిని స్థానిక కాంగ్రెసు వాదులు, పెత్తందార్లు బలపరచారు. శ్రీ కె. నరసింహం తదితరులు సభ్యులుగా ఎన్నిక అయ్యారు.

వంకాయలపాడు

గుంటూరుజిల్లా నర్సరావుపేట తాలూకా వంకాయలపాడు గ్రామపంచాయితీ వైస్‌ప్రసిడెంటు స్థానానికి షేక్ సబీసాహెబ్ ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. లోగడ జరిగిన వైస్ ప్రెసిడెంటు ఎన్నిక రద్దుచేయబడి నందున తిరిగి ఎన్నిక జరిపారు.

రురుమూల

కదిరి (అనంతపురం) తాలూకా కురుమాల పంచాయితీ ఎన్నికలు ఏప్రిల్ 28 వ తేదీన జరిగినవి. పెద్దభూస్వామి శ్రీ కురుమాల వెంకటరెడ్డిగారిని అత్యధిక మెజారిటీ ఓట్లతో ఓడించి ప్రోగ్రెసివ్ గ్రూపు అభ్యర్థి శ్రీ యస్. నరసింహారెడ్డిగారు అధ్యక్షులుగా ఎన్నికైనారు.

శ్రీయుతులు మంగిపప్ప (ప్రోగ్రెసివ్ గ్రూపు), చినముసెప్ప, నారాయణప్ప, కట్టుబడి మాబూసాబు, తలారి చిన ఎండ్రాయుడు, పి. ఓబులప్ప, (ప్రోగ్రెసివ్ గ్రూపుచే బలపరచబడిన వారు)గార్లు సభ్యులుగా ఎన్నికైనారు.

శీతానగరం

బొబ్బిలి తాలూకా శీతానగరం గ్రామ పంచాయితీ ఎన్నికలు మే 4 వ తేదీన జరిగాయి. శ్రీ చెలికాని జగన్నాధరావు అత్యధిక ఓట్లమెజారిటీతో అధ్యక్షులుగా గెలుపొందారు. మిగతా స్థానాలకు పోటీలేదు. శ్రీ వి. సన్యాసితదితరులు సభ్యులుగా ఎన్నిక అయ్యారు. గెలుపొందారు. శ్రీ మూల్పూరి వెంకటేశ్వరరావు అధ్యక్షులుగాను, శ్రీ యం. ఎ. యుపాల్ తదితరులు సభ్యులుగాను ఎన్నిక అయ్యారు.

గొల్లప్రోలు పంచాయితీ అధ్యక్షస్థానానికి కమ్యూనిస్టుల గెలుపు

తూర్పుగోదావరిజిల్లా గొల్లప్రోలు మేజరు పంచాయితీ ఎన్నికలు ఇటీవల జరిగాయి. శ్రీ మొగిలి సూర్యారావు (కమ్యూనిస్టు) అధ్యక్షులుగా గెలుపొందారు. శ్రీ కొప్పుల వేంకటరెడ్డి మూర్తి తదితరులు సభ్యులుగా ఎన్నిక అయ్యారు.

కంభం

కర్నూలుజిల్లా కంభం మేజరు పంచాయితీ ఎన్నికలు యిటీవల జరిగాయి. రైతుసంఘం అభ్యర్థులకు వ్యతిరేకంగా పెట్టుబడిదార్లు, భూస్వాములు, వ్యాపారస్తులు, కులతత్వ వాదులు, కాంగ్రెసు, కె. యల్. పి. యేకమై తమ అభ్యర్థులను స్వతంత్రుల పేరుతో నిలబెట్టి పోటీచేసారు. విచ్చలవిడిగా డబ్బు ఖర్చుపెట్టారు. అయినప్పటికి రైతుసంఘం అభ్యర్థులు ముగ్గురు పోటీ లేకుండానూ, మరి ముగ్గురు తీవ్రమైన పోటీతోను గెలుపొందారు. మొత్తం 10 సీట్లలోను 6 సీట్లు రైతు సంఘ అభ్యర్థులకు వచ్చాయి.

అధ్యక్షస్థానానికి పోటీచేసిన రైతు సంఘ అభ్యర్థి యస్. ఇస్మాయిల్‌గారికి 2179 ఓట్లు రాగా స్వతంత్ర అభ్యర్థి కె. పి. శరభారెడ్డిగారికి 2213 ఓట్లు రావడం జరిగింది. 34 ఓట్ల తేడాతో రైతుసంఘ అభ్యర్థి ఓడిపోయారు.

చింతలపూడి పంచాయితీకి కమ్యూనిస్టు అధ్యక్షుడు

పశ్చిమ గోదావరిజిల్లా చింతలపూడి మేజరు పంచాయితీకి శ్రీ మాదాను వీరవెంకయ్య అభ్యర్థులలో అత్యధిక ఓట్ల మెజారిటీతో ఎన్నుకోబడ్డారు. ప్రత్యర్థులు వేలకొలది డబ్బు ఖర్చుపెట్టి కమ్యూనిస్టుపార్టీని గురించి ఎంతో దుష్ప్రచారం సాగించినప్పటికి ప్రజలు మాత్రం వారికి చక్కని పాఠం నేర్పారు.

ఎలుకపాడు ఎన్నికలలో జమిందారు పార్టీ ఓటమి

ఎలుకపాడు మే 5

కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా ఎలుకపాడు గ్రామపంచాయితీ ఎన్నికలు నిన్ననే జరిగాయి. ఎలుకపాడు జమిందారు చింతమనేని కోటయ్య ముఠాకు వ్యతిరేకంగా వైరులు - వ్యవసాయ కూలీలు కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిగా తమ అభ్యర్థులను నిలబెట్టి పోటీ చేసారు. పోటీలో రైతు- కూలీ అభ్యర్థులు అత్యధిక ఓట్ల మెజారిటీతో

రాజమండ్రి జైల్లోని కమ్యూనిస్టు ఖైదీలు

విడుదల చేయాలని అభ్యర్థన

కాటూరు, మే 4

రాజమండ్రి జైలులోని కమ్యూనిస్టు ఖైదీలను విడుదల చేయవలసిందిగా కోరుతూ కాటూరు కమ్యూనిస్టు కమిటీ (కృష్ణా) ఈవిధంగా తీర్మానించింది:

కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా, దావాజీగూడెం, ఆత్కూరు కాటూరు హత్య కేసులలో యిరికించి శిక్షించబడినవారు యింకా 16 మంది జైలీలు రాజమహేంద్రవరం జైలులో వ్రుగ్గుతున్నారు. ఈ కేసుల విచారణ జరిగిన సమయం సరియైన సాక్షులు కూడా రావటానికి భయపడే సమయం. సరియైన న్యాయ విచారణ జరుగుటకు కూడా వీలులేని రోజులు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులన్నీ మారాయి. అయినప్పటికి జైళ్ళలోని కమ్యూనిస్టు ఖైదీలపట్ల తన విధానాన్ని మార్చుకోనక పోవటం శోచనీయం. అందుచేత ప్రభుత్వం ఆంధ్రరాష్ట్రం అవతరించే ఈసమయంలో రాజకీయ ఖైదీలను విడుచుట న్యాయం గనుక వీరందరిని వెంటనే విడుదల చేయాలని కోరుతున్నాము.

ఇదే విధంగా కాటూరులో 450 మంది సానుభూతిపరులు సంతకాలు చేసి ప్రభుత్వానికి మహజరు పంపారు.

కోలార్ గోలు ఫీల్డు ప్రాంతంలో హర్తాల్

17వేల గని కార్మికుల ప్రదర్శన

కాల్గట్‌సన్‌పేట్, మే 2

మే నెలాఖరుకు ఊర్గామ్ బంగారు గనిని మూసివేయ నిర్ణయించిన యజమానుల చర్యకు అసమ్మతిగా కోలారు బంగారుగనులకు చెందిన 17 వేలమంది కార్మికులు నేడు పూర్తి హర్తాలు చేశారు. కాఫీహోటల్సుతో సహా అన్నివ్యాపారాలు బంధించాయి. అదేవిధంగా బార్బర్‌షాపులతోసహా అన్ని దుకాణాలు బందయ్యాయి.

విజయవాడ విశేషాలు

సిమెంటు కార్మికసంఘ భవన నిర్మాణానికి విరాళం

విజయవాడ, మే 6

ఆంధ్రా సిమెంటు కంపెనీ లిమిటెడ్ డైరెక్టర్ శ్రీ డి. శ్రీమన్నారాయణ చౌదరిగారు, తమ పదవీ విరమణ సందర్భంలో వైకంపెనీ కార్మికసంఘ భవన నిర్మాణానికిగాను రు 1116 లు భూరి విరాళమియ్యిచ్చారు. కార్మికసంఘ ప్రధాన కార్యదర్శి యస్. వి. సుబ్బరాజుగారు శ్రీమన్నారాయణగారికి కార్మికుల తరపున కృతజ్ఞత తెలిపారు.

ఆయుర్వేద కళాశాల పట్టభద్రుల సంఘం

స్థానిక శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేద కళాశాల పట్టభద్రుల సంఘ కార్యవర్గ సమావేశం గత ఆదివారం నాడు శ్రీ నోరి వెంకటేశ్వరశాస్త్రిగారిఆ ధ్యక్షతను జరిగింది.

జిల్లాబోర్డులక్రింద పనిచేస్తున్న ఆర్. యం. పి. లను కండేక్కు సర్వీసులోవున్న వారిని పర్మినెంటుచేయాలనీ, సెంట్రల్ బోర్డు ఆఫ్ ఇండియన్ మెడిసిన్‌లో బ్లాక్లను పట్టభద్రుల స్థానాలను ఒకటినుంచి 4 కు పెంచాలనీ మొదలైన తీర్మానాలను సమావేశం ఆమోదించింది.

సమావేశంలో డాక్టరు పిల్లలమర్రి సత్యనారాయణ శాస్త్రిగారిని ఉపాధ్యక్షులుగను, శ్రీ పిళ్లా వెంకటరమణయ్యగారిని సహాయ కార్యదర్శిగను ఎన్నుకున్నారు.

రేటుపేయర్ల సంఘం

విజయవాడ రేట్‌పేయర్ల సంఘం యాజమాన్యాన యీనెల 10 వ తేదీన శివాలయంవద్దనున్న శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర గ్రంథాలయంలో సభ జరుగనని, రోజూ పెరిగిపోతున్న మునిసిపాలిటివారి యింట్లపన్నుల విషయం చర్చించబడుతుందని వైసంఘ కార్యదర్శి శ్రీ జి. హనుమంతరావుగారు తెలియజేస్తున్నారు.

హిందూస్థానీ సంగీత మండలి ఆధ్వర్యాన గానకచ్చేరి

వైసంఘం యాజమాన్యాన గత శనివారం సంగీత విశారద శ్రీ కె. సూర్యనారాణగారిగానకచ్చేరీ జరిగింది. శ్రీ పి. రత్నారావు హార్మోనియం, శ్రీ కె. నరసింహారావు తబలావాయించారు. సుందర్‌లాల్ సహాయకారు ఈ కచ్చేరికి అధ్యక్షత వహించారు.

మండలకార్యదర్శి శ్రీసుంకర కనకారావుగారి వందన సమర్పణతో గాన కచ్చేరి జయప్రదంగా ముగిసింది.

భారత టీ పరిశ్రమలో బ్రిటిష్‌వారి ఆధిపత్యం

ప్రజాసభలో త్రిదిబ్ సుమార్ చౌదరి ఆక్షేపణ

న్యూఢిల్లీ, మే 5

సిపాయుల సంఘంచే సవరించబడిన టీ బిల్లుపై ఈ వేళ కొద్దికాలంపాటు ప్రజాసభ చర్చజరిపింది. వైమానిక కార్పోరేషన్ల బిల్లుపై చర్చపూర్తి అయిన తరువాత ఈ బిల్లుపై తిరిగిచర్చ కొనసాగింప బడుతుంది.

ఎ. వి. ఛామస్ - (కాంగ్రెసు) మాట్లాడుతూ టీ పరిశ్రమపై ప్రభుత్వం తాను అవసరమను కొన్న కంట్రోలును ఉంచుకోవచ్చు నన్నారు. అయితే బిల్లులోని కొన్నిక్లాజులను సవరించవలసి ఉన్నదన్నారు. వీలైనంత వరకూ తేయాకు యజమానుల అభిప్రాయాలను ప్రభుత్వం తీసుకోడానికి యత్నించాలని కోరారు.

ఎ. కె. బాసు (కాంగ్రెసు) మాట్లాడుతూ భారతీయ తేయాకు తోటల యజమానులకు కొన్ని సౌకర్యాలను కలుగ జేయడంద్వారా ప్రభుత్వం టీ పరిశ్రమాభివృద్ధికి సహాయపడాలని కోరారు.

త్రిదిబ్ కుమార్ చౌదరి (వామపక్షం-బెంగాల్) ప్రసంగిస్తూ ఇండియాలోని తేయాకు తోట్లలోని అత్యధిక భాగం బ్రిటిష్‌వారి చేతులలోనే ఉన్నాయన్నారు. తానుఅధికారవర్గాలద్వారా బ్రిటిష్‌వారి తేయాకు తోటల వ్యాపారాన్ని గురించి చాల భోగట్టా సంపాదించాలనీ, ఈవిషయాన్ని పరిస్థితి మనబాతీయ ప్రయోజనాలకు చాల ప్రమాదంగా ఉన్నదనీ తెలియ జేశారు. శ్రీ చౌదరి యింకా ప్రసంగిస్తూ ఊండగా సభ నేటికి వాయిదా పడింది.

కాకినాడ

కాకినాడలో మే 8 వ తేదీన జరిగే మే దినోత్సవ సభ సందర్భంలో శ్రీ శ్రీరాములుగారు రైల్వే కార్మికులు సమైక్యంగావలసిన ఆవశ్యకాన్ని ఉద్బోధించారు.

కాంగ్రెసునుండి రాజీనామా

దొన్నికోట, మే 5

అనంతపురంజిల్లా కదిరి తాలూకా కాంగ్రెసు కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ బసిరెడ్డి ఈశ్వరరెడ్డిగారు కాంగ్రెసు ప్రాథమిక సభ్యత్వంతో సహా ఆ సంస్థలో తమకున్న పదవులన్నింటికీ రాజీనామా ఇచ్చారు. మాజీ శ్రీ వీరాంజనేయులు : వీణ; 5-50 మల్లాది శ్రీరామమూర్తి; 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణము; 6-15 గీతావళి : ఐ. ఎస్. రాఘవరావు; 6-30 గ్రామస్థుల కార్యక్రమము; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 వినువీధి వినోద కార్యక్రమము; రచన, నిర్వహణ : ఆర్. భరద్వాజ 8-0 మల్లాది శ్రీరామమూర్తి; 8-30 శిష్ట్లా శ్రీరామశాస్త్రి : వీణ; 9-0 (ఆం. వా); 9-15 గీతావళి : ఐ. ఎస్. రాఘవరావు; 9-20 సమాప్తి.

మద్రాసు (బి) (270.3 మీటర్లలో)

ఉదయము : 7-0 (తె. వా); 7-15 ఉదయగానము; 7-30 పిల్లల కార్యక్రమము (తమిళము) 8-0 (ఆం. వా); మధ్యాహ్నము : 1-0 కృష్ణన్; 1-30 (ఆం. వా); 1-40 కమలా కృష్ణమూర్తి 1-50 (తె. వా); 2-0 వేణువు; 2-15 ఆటవిడుపు; 3-0 రాగం, తానం, పల్లవి. 4-0 కుట్రాల మురవంజి; సృత్యనాటిక; వైజయంతీమాల, బృందము; 4-30 పాశ్చాత్య సంగీతం; సాయంత్రం : 5-30 గోపాల కృష్ణయ్యర్; 6-10 వీణ : సితార్; 6-30 గ్రామస్థుల కార్యక్రమము; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమము; 7-30 సంధ్యాగానం; 7-45 శ్లోకపరిచయము; 8-0 వజ్రోత్సవ్; 8-30 లక్ష్మినటరాజన్; 9-0 (ఆం. వా); 9-45 టి. కె. రంగాచారి; 10-0 శ్లోకాలు కోరినపాటలు; 10-30 సమాప్తి.

హైద్రాబాదు (411.0 మీటర్లలో)

ఉదయము : 7-0 (తె. వా); 7-15 ఎమ్. ఎస్. మహాదేవన్; 8-0 (ఆం. వా); 8-15 (హిం. వా); 8-30 కమర్ జహాన్; 8-45 వై. ఎల్. నవాలే; 9-5 జవీద్ లతీఫ్ : సితార్; 9-15 బాల వినోదం; 9-45 సంగీత్ శిక్షణ; 10-0 ఆలోచ్నో; మధ్యాహ్నం : 12-30 సబ్‌రస్; 12-50 (మ. వా); 1-0 శ్రీ సంసార్; 1-30 గీతమంజరి; 1-50 (తె. వా); సాయంత్రం : 5-30 మరాటీలో కార్యక్రమము; 6-0 జవీద్ లతీఫ్ : సితార్; 6-10 స్థానిక ప్రకటనలు; 6-15 వై. ఎల్. నవాలే; 6-35 కమర్ జహాన్ 6-45 గ్రామసీమ; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ; 7-45 (క. వా); 8-0 (ఉ. వా); 8-15 జవీద్ లతీఫ్ : సితార్; 8-20 పట్టు రాజగోపాల్; 9-0 (ఆం. వా); 9-15 కమర్ జహాన్; 9-30 రాగ్‌దుర్గ, శుద్ధసావేరి; 10-15 సమాప్తి.

రేడియో

మే : 10 ఆదివారం

విజయవాడ (357.1 మీటర్లలో)

ఉదయము : 7-0 (తె. వా); 7-15 భక్తిరాసు వలె; 7-30 భక్తిరాసు వలె; 8-0 (ఆం. వా); మధ్యాహ్నం : 1-0 భక్తిరాసు వలె; 1-30 భక్తిరాసు వలె; 1-40 (హిం. వా); 1-50 (తె. వా); 4-0 బొమ్మరిల్లు; 5-30 శిష్ట్లా శ్రీరామశాస్త్రి : వీణ; 5-50 మల్లాది శ్రీరామమూర్తి; 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణము; 6-15 గీతావళి : ఐ. ఎస్. రాఘవరావు; 6-30 గ్రామస్థుల కార్యక్రమము; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 వినువీధి వినోద కార్యక్రమము; రచన, నిర్వహణ : ఆర్. భరద్వాజ 8-0 మల్లాది శ్రీరామమూర్తి; 8-30 శిష్ట్లా శ్రీరామశాస్త్రి : వీణ; 9-0 (ఆం. వా); 9-15 గీతావళి : ఐ. ఎస్. రాఘవరావు; 9-20 సమాప్తి.

మద్రాసు (బి) (270.3 మీటర్లలో)

ఉదయము : 7-0 (తె. వా); 7-15 ఉదయగానము; 7-30 పిల్లల కార్యక్రమము (తమిళము) 8-0 (ఆం. వా); మధ్యాహ్నము : 1-0 కృష్ణన్; 1-30 (ఆం. వా); 1-40 కమలా కృష్ణమూర్తి 1-50 (తె. వా); 2-0 వేణువు; 2-15 ఆటవిడుపు; 3-0 రాగం, తానం, పల్లవి. 4-0 కుట్రాల మురవంజి; సృత్యనాటిక; వైజయంతీమాల, బృందము; 4-30 పాశ్చాత్య సంగీతం; సాయంత్రం : 5-30 గోపాల కృష్ణయ్యర్; 6-10 వీణ : సితార్; 6-30 గ్రామస్థుల కార్యక్రమము; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమము; 7-30 సంధ్యాగానం; 7-45 శ్లోకపరిచయము; 8-0

యుద్ధఖైదీల బాధ్యత

తటస్థదేశకమిషన్‌కివప్పగించాలి

యుద్ధ విరమణ సమస్యకు ఉత్తర కొరియా పరిష్కార మార్గం

టోకియో, మే 7

కొరియాలో యుద్ధవిరమణను సాధ్యంచేసేందుకు ఉత్తర కొరియా ప్రతినిధివర్గం నేడొక ముఖ్యమైన ప్రతిపాదనచేసింది.

యుద్ధఖైదీలను ఎవరి దేశాలకు వారిని పంపివేసేందుకు ఒక తటస్థదేశ ఉపసంఘాన్ని నియమించాలని ఈ ప్రతిపాదన. ఇండియా, చెకోస్లోవేకియా స్విట్జర్లాండు, పోలెండు, స్వీడన్ దేశాల ప్రతినిధులు ఉపసంఘ సభ్యులుగా ఉండాలని కూడా ఈ ప్రతిపాదన సూచించింది.

యుద్ధ విరమణ అమలు జరిగిన తరువాత రెండు పార్టీలూ ఎవరి దేశాలకు వారు పోగా మిగిలిన యుద్ధ ఖైదీలను గురించి ఈ ఉపసంఘం ఆలోచిస్తుంది.

ఈ విధంగా మిగిలిపోయిన యుద్ధ ఖైదీల బాధ్యత పూర్తిగా ఉపసంఘానికే వప్పగించాలనీ, అంతవరకూ దానిలో సభ్యులుగా ఉన్న దేశాలు సరిసమాన సంఖ్యలలో సైనికులను పంపాలనీ ఉత్తరకొరియన్లు తమ ప్రతిపాదనలలో స్పష్టంచేశారు.

ఇలా మిగిలిపోయిన ఖైదీల అసుమానాలను, అపోహలను తొలగించే ప్రయత్నంచేసుకు ప్రతినిధులను పంపే అవకాశం వారివారి స్వదేశాలకు కలిగించాలని ఈ ప్రతిపాదనలో ఉంది.

ఈ ఉపసంఘం అజమాయిషీకింద వాలుగుమాసాలు ఉన్న తరువాత కూడా తమ స్వదేశానికి పోనిరాకరించే ఖైదీల సమస్యను, కొరియా సమస్య విషయమై జరుగబోయే సమగ్ర రాజకీయ సమావేశం ఎదుట పెట్టాలని ఈ ప్రతిపాదన తెలిపింది.

అమెరికన్ ప్రతినిధి వ్యాఖ్యానం

స్వదేశాలకు పోనంగీకరించని యుద్ధ ఖైదీలను కొరియానుండి తరలించుకుపోలేదని ఉత్తర కొరియన్లు అంగీకరించినట్లే అని, అమెరికన్ ప్రతినిధివర్గ నాయకుడు జనరల్ హారిసన్ ఈ ప్రతిపాదనకు వ్యాఖ్యానం చెప్పాడు. ఈ ప్రతిపాదన చాలా ముఖ్యమైనదని వ్యాఖ్యానించారు, దీనిని గురించి ఆలోచించేందుకు శనివారం వరకు వ్యవధికావాలన్నాడు.

హత్యను దర్యాప్తు చేయమన్నందుకు దేశబహిష్కరణ

కెన్యాలోబ్రిటిష్ న్యాయవాదికి పట్టినగతి

సైరోబీ, మే 6

కికుయూ జాతివారి నిర్బంధిని మాయమాయం చెప్పి పోలీసులు దారుణంగా హత్యచేసినట్లు తెలిసింది. కాబట్టి, దీనిని గురించి విచారించాలి అని పీటర్ ఇవాన్స్, అనే బ్రిటిష్ న్యాయవాది కెన్యా ప్రభుత్వానికి ఒకజాబుపంపాడు.

దీనికి జవాబుగా, అతిత్వరగా కెన్యాదేశం విడిచిపెట్టిపోవాలని ఆజ్ఞాపిస్తూ ప్రభుత్వం అతనికొక పర్మానా పంపింది.

జోమో కెన్యాట్టా కేసుపరిచారణ చివరిభాగంలో సహాయం చేసేందుకు ఈయన వచ్చాడు.

ఆర్థిక దురాక్రమణకు జపాన్ ఊబలాటం

సిలోన్‌లోని రాయబారి ప్రకటన

కొలంబో, మే 6

సింహళంలో పెట్టుబడిపెట్టి, భారీ పరిశ్రమలను, చిన్న పరిశ్రమలను ప్రారంభించేందుకు జపానులోని పెట్టుబడిదారులు తహతహ లాడుతున్నారని ఇక్కడి జపాను రాయబారి ఈ వేళ ప్రకటించాడు.

సింహళంలో వీలాంటి రాజకీయ ఒడుదుడుకులు లేకుండా, భిక్షగాళ్ళు ఉందనే సమస్యకి మేము ఇందుకు కారణమన్నాడు. దీనివల్ల జపాను పెట్టుబడి ఎంతైనా సింహళంలోకి వచ్చి, సానిక పెట్టుబడిదారులతో సహకరించుకొని ప్రత్యేండమైన ఆర్థికాభివృద్ధి యన్నాయన్నాడు.

చర్చి అధికారులైనా జాతి దురహంకార్ల పీడ తప్పలేదు

అమెరికన్ జాత్యహంకారుల అఘాయిత్యం

మిన్నూమి (ఫ్లోరిడా), మే 6

మిన్నూమిలోగరం (అమెరికా) లో క్రైస్తవ చర్చిల సూపరింటెండెంటుల సభ ఒకటి జరుగుతూంది. దీనికి ప్రతినిధులుగా వచ్చిన నీగ్రోలకు ఒక హోటలులో విడిది ఏర్పాటు చేశారు.

ఈ విషయం తెలిసి అమెరికన్ జాతి దురహంకారులు "నీగ్రోలను హోటలులలో ఉండనిస్తే హోటలు వ్రేలనొడతాము", అనిహోటలు మేనేజరుకి ఆకాశరామన్న ఉత్తరాలు రాశారు. దానితో వాడిలిపోయి అతను విడిది ఏర్పాట్లను రద్దు చేశాడు. నీగ్రో ప్రతినిధులకు మరొకచోట విడిది ఏర్పాటు చేశారు.

ఉస్మానియాను కేంద్రం తీసుకొనే సమస్య

ప్రజాసభలో ప్రశ్న పరంపర

న్యూఢిల్లీ, మే 7

ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని కేంద్రం తీసుకొనే సందర్భంలో నియమించబడిన నిపుణుల కమిటీ ఇంతవరకు ఒక్కసారికూడా సమావేశం కాలేదని డాక్టర్ సురేష్‌చంద్ర అడిగిన ప్రశ్నకు సమాధానం చేసు ప్రజాసభలో వ్యవహారాల మంత్రి డాక్టర్ కట్జూ ఎగతాళి చేశారు.

త్వరలోనే ఆ కమిటీ సమావేశం కాగలదని తెలియ వస్తోందనికూడా ఆయన తెలిపారు.

ఇంకా ఆలస్యంఅయ్యే పక్షంలో కాలపరిమితిని నిర్ణయించే విషయాన్ని ప్రభుత్వం ఆలోచించగలదన్నారు.

డాక్టర్ సురేష్‌చంద్ర: ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని తీసుకొనే ఉద్దేశ్యాన్ని కేంద్రప్రభుత్వం విరమించుకొన్నదన్న విషయం నిజమేనా?

డాక్టర్ కట్జూ: లేదు, లేదు, లేదు.

డాక్టర్ సురేష్‌చంద్ర: కేంద్రం తీసుకోడాన్ని ఉస్మానియా విశ్వవిద్యాలయ సెనేటు వ్యతిరేకించిన విషయం నిజమేనా?

డాక్టర్ కట్జూ: అదంతా పాత చరిత్ర. ఈ విషయమై అనేకమంది తమ అభిప్రాయాలను కేంద్రానికి తెలిపారు. కాని యిటీవల నిపుణుల కమిటీని గురించి ఎవరూ ఎంతటి అభ్యర్థనను చేయలేదు.

ఒక సభ్యుడు: హైద్రాబాద్ ప్రభుత్వం అభిప్రాయాన్ని గురించి తెలియజేస్తారా?

కట్జూ: వారి అభిప్రాయం బాగానే ఉంది.

విజయవాడ రాజధాని

(1వ పేజీ తరువాయి)

తక్కు దొహదమిచ్చి, విశాలాంధ్ర నిర్మాణానికి తోడ్పడుతుంది.

8. కృష్ణా ప్రవహించిలాంటి జీవనది ఒడ్డున వుండుటవలన విజయవాడకు కుంచీనీటి సౌకర్యముంది. విశాఖవలే నీటికొరువుతో బాధపడవలసిన అవసరం లేదు.

4. విజయవాడ ఆహారధాన్యాలు బాగా పండే జిల్లాప్రాంతంలో వుంది. శతకు వ్యవసాయం అభివృద్ధి చెంది నందున రైతులు కాయగూరలు, పండ్లు విరివిగా పండించగలుగుతున్నారు. అందుచేత రాజధాని స్థాపనద్వారా వచ్చే అదనపు జనాభా ఫలితంగా విశాఖపట్నంలోవలే జీవన వ్యయం పెరిగే ప్రమాదం లేదు.

5. విజయవాడలోనూ, పరిసరాలలోనూ వున్న గుంటూరు, ఏలూరు, బందరు వగైరా పట్టణాలలోనూ శాశ్వతికంగా ప్రభుత్వ ఆఫీసులను ఏర్పాటుచేసేకోడానికి తగినన్ని భవనాలు లభ్యమవుతాయి. ఆఫీసు వుద్యోగులకు యీ పట్టణాలలోనే నివాసగృహాలు బాగా అభివృద్ధి చెందిన పరిసరగ్రామాలలో కూడా అవసరమైన వసతి లభ్యమవుతుంది. సిటీ బస్ సర్వీసులను పెంపొందించుటద్వారా రవాణా సౌకర్యాలను ఎక్కువచేసి యింట్లు వత్తిడి తగ్గించవచ్చు.

6. రాష్ట్ర ప్రభుత్వానికి అవసరమైన స్వంతభవనాలను విజయవాడ - గుంటూరుల మధ్య కృష్ణకు దక్షిణాన నిర్మించుకోవచ్చు. కృష్ణా నదిపై రోడ్డు బ్రిడ్జి నిర్మాణముతో అభివృద్ధి చెందిన ఒక మహానగరంగా పెంపొందించుటద్వారా రవాణా సౌకర్యాలను ఎక్కువచేసి యింట్లు వత్తిడి తగ్గించవచ్చు.

7. నగర నిర్మాణానికి అవసరమైన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని సరసమైన ధరలకు ప్లాట్లు అమ్మి, ప్రజాసంఘాలకు అమ్మితే, యింట్లస్థలాల ధరలు విపరీతంగా పెరుగకుండా అరికట్టవచ్చు.

8. విశాఖపట్నం ఆంధ్ర దేశానికిఒక మూల - ఉత్తరానకు 502 మైళ్ళు, అనంతపురానికి 540 మైళ్ళు దూరాన వుంది. రాయలసీమవాసులకు అంబుబాటులో లేదు. దేశానికి ఒకమూల వుండుటవలన రాజధానికి వచ్చిపోయేప్రజలకుఖర్చువలన రాజధానిలో నివసించేవారికి ఖర్చు ఎక్కువ అవుతుంది.

శ్రీబాగ్ ఒడంబడికలో రాయలసీమకు రాజధాని, హైకోర్టులలో ఒకదానిని యిస్తామని వాగ్దానం చేయడం జరిగింది. కాబట్టి హైకోర్టును రాయలసీమలో ఏర్పరచడం న్యాయంగా వుంటుంది. నిత్యం కరువు కాటకాలతో బాధపడుతున్న రాయలసీమను పాడిపంటలతో వర్ధిల్లునట్లు చేసే తుంగభద్ర హైలెవెల్ ఛానల్, గండికోట ప్రాజెక్టు, కడప - కర్నూల్ కాలువ రిమోడలింగు వగైరా రాయలసీమ ప్రాజెక్టుల నిర్మాణానికి ఆంధ్రప్రభుత్వం ప్రథమ స్థానం యివ్వాలి.

నిర్ణయాధికారం ప్రజలదే

రాజధాని నిరణ్ణాన్ని ఎంచుకునే అధికారం వాస్తవంగా ప్రజలది. కొలది మంది స్వార్థపరుల కుట్రవలన బొరపాటు జరిగితే కష్టనష్టాలు పడేది ప్రజలే.

కాబట్టి ఆంధ్ర ప్రజాసీకమంతా ఐక్యకంఠంతో విజయవాడే ఆంధ్ర రాష్ట్ర రాజధాని కావాలని ఎలుగెత్తి చాటాలి.

హైకోర్టును రాయలసీమలో ఏర్పాటు చేయాలనీ, రాయలసీమ ప్రాజెక్టులకూ-ఆర్థికాభివృద్ధికి ప్రథమావకాశం కలుగజేయాలనీ కోరాలి.

ఆంధ్ర ప్రజలు ప్రాంతీయ విభేదాలతో నిమిత్తం లేకుండా ఆంధ్ర దేశాభివృద్ధికి కృషిచేస్తారనీ, రాజధాని హైకోర్టులనుఏకగ్రీవంగా ఎంచుకుంటారనీ, నిత్యం కరువు కాటకాలకు లోనవుతున్న సోదరులకు తోడ్పడతారనీ ఆశిద్దాం.

లక్ష రూపాయల జమీకి మూడింతల క్రయధనం

బెగాంల్ ప్రభుత్వపు రహస్య లావాదేవీ

కలకత్తా, మే 6

పశ్చిమ బెంగాల్‌లో ప్రభుత్వం నిర్వహిస్తున్న బి. సి. రాయ్ ప్రజాధనంతో జమిందార్లను, రాజంగవస్త్రులను ఏ విధంగా పోషిస్తున్నాడో 1952 వ సంవత్సరపు బెంగాల్ ప్రభుత్వ ఆడిట్ జనరల్ రిపోర్టులో దండిగా ఉదాహరణలు గోచరిస్తున్నాయి. ఒక లక్షరూపాయలకన్న ఖరీదు చేయని ఒక జమిందారీని 3 లక్షల రూపాయలిచ్చి కొనిపించుడాన్ని గురించి ఆ రిపోర్టు తెలుపుతూంది.

"ఫైనాన్స్ డిపార్టుమెంటువారి ఆమోదంతో ప్రభుత్వం 3 లక్షల రూపాయలిచ్చి ఒక జమిందారిని ప్రభుత్వం కొనేసింది. ఆజమిందారిని రాజకీయ, పరిపాలన అవసరాలకై కొన్నామని ప్రభుత్వం చెప్పుతూంది. దీనిని కొనడం, స్వాధీనపరచుకోవడం గురించి ప్రభుత్వం మరొక కారణం ఏమీ ఇవ్వలేదు. నికరాదాయానికి 82 రెట్లు ధరను ప్రభుత్వం నిర్ణయించింది. 'లాండ్ ఎక్విజిషన్ ఆక్టు' ప్రకారం జమిందారుకు ఇవ్వవలసివదానికన్న ఎన్నో రెట్లు మొత్తం ఇవ్వబడింది. ఆభూమికి మంచి భవిష్యత్తు వుందికనుక ఇవ్వవలసివచ్చిందన డానికికూడా అవకాశాలు లేవు. ప్రభుత్వం మాఎనుబడుచుంచిన కాని తాలనుచూస్తే ఆభూమిని స్వాధీనంచేసుకొన్ననాటికి, దానిని అభివృద్ధి పరచే స్కీములేవి ప్రభుత్వం తలపెట్టలేదని తెలుస్తూంది."

ఈ జమిందారీ ఎక్కడుంది? ఇది ఎవరిది అనే విషయం రిపోర్టులో వ్రాయబడలేదు. కాని సముద్రం వొడ్డున 'దీఘా' అనేచోట ప్రభుత్వం ఒకకాని టోరియం కట్టాలని ఈ మధ్య ఆతురత చూపుతూంది. ఆవీఘావద్ద ఒక కాంగ్రెస్ శాసనసభ్యుని జమిందారీ వున్నదని పశ్చిమ బెంగాల్ శాసనసభలో ఈ మధ్య బయట బడింది.

ఆ కాంగ్రెసు శాసన సభ్యుడయిన జమిందారుకు లాభం కలిగించేందుకే కాంగ్రెసు ప్రభుత్వం మూడు రెట్లు ఎక్కువ విలువవచ్చి ఆ జమిందారిని కొన్నదనీ, దానిని కొనడం ప్రజోపయోగం కోసమేనని చెప్పి తప్పుకొనడానికే కానిటోరియం కట్టాలని శంకుస్థాపించారనీ ప్రజానీకంఆచనాచేస్తూంది.

(వి. వి.)

కాంగ్రెస్, వి. యస్. వి. ల సహకార సమస్య

ప్రస్తుతానికి విరమించబడిందని

జయప్రకాశ్ వివరణ

హైదరాబాద్, మే 7

కాంగ్రెసుతో తమ పార్టీ సహకరించే సమస్య ప్రస్తుతానికి విరమించబడిందని ఈవేళ ప్రజాసోషలిస్టు నాయకుడు శ్రీ జయప్రకాష్‌నారాయణ పత్రికా ప్రతినిధులకు తెలిపారు.

ఈ సందర్భంలో ఆయన యిలా అన్నారు:

ఇలాంటి సమస్యలు అంత ఎక్కువగా ఉదయించవు. గత ఆరు సంవత్సరాల్లో ఆ సమస్య ఒక్కసారే ఉదయించడం సంభవించింది. ప్రస్తుతానికి అది విరమించబడింది.

ఆంధ్రరాష్ట్రంలో కాంగ్రెసుపట్ల ప్రజాసోషలిస్టుల వైఖరి ఎలా ఉండవలదని ప్రశ్నించగా శ్రీ జయప్రకాష్ అదంతా ప్రకాశంగారి నిర్ణయానికి వదలివేయబడిందన్నారు.

కమ్యూనిస్టులకు ప్రతికూలంగా హైదరాబాద్ రాష్ట్రంలో కాంగ్రెసుతో ప్రజాసోషలిస్టులు సహకరించడానికి వీలుకల్పిస్తారా అన్న ఒక ప్రశ్నకు శ్రీ జయప్రకాష్ ఈ సమస్యపై స్థానిక ప్రజాసోషలిస్టులకు పార్టీ జాతీయ కార్యవర్గం "స్పష్టమైన సలహా నిచ్చింది" అని చెప్పారు.

అయితే ఆ "సలహా" ఏమిటో అయన చెప్పడానికి ఆయన నిరాకరించారు.

ఆంధ్రలో వలెనే హైదరాబాద్‌లో కూడా కాంగ్రెసుపట్ల తమ వైఖరిని నిర్ణయించుకోడానికి స్థానిక ప్రజాసోషలిస్టులకు ఎంతకు అవకాశం యివ్వరాదని ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు జయప్రకాష్ యిలా సమాధానం చెప్పారు:

"ఇక్కడ పరిస్థితులు సరిగ్గా ఆంధ్రలో వున్నట్లు లేవు. అంతేకాక హైదరాబాద్‌లోని ప్రజాసోషలిస్టుల సంస్థితికూడా ఆంధ్రలోవలే లేదు. కమ్యూనిస్టులు అధికారంలోకి రాకుండా ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి ప్రజాసోషలిస్టులు ఎంతో కృషిచేస్తున్నారు. ఈ విషయంలో వారి అభిప్రాయాలను తెలుసుకొని వారితో సహకరించడానికి నేనుస్తాను."

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ బిల్లు

ప్రజాసభలో విద్యామంత్రి వివరణ

న్యూఢిల్లీ, మే 7

ప్రభుత్వంలో ఉద్దేశించిన రీతిలోనే విశ్వవిద్యాలయ బిల్లును ప్రభుత్వం ప్రవేశ పెట్టదలచిందని ఈవేళ ప్రజాసభలో విద్యామంత్రి మౌలానా ఆజాద్ తెలిపారు.

అయితే ఆ బిల్లు "యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ బిల్లు" అని వ్యవహరించబడుతుందని తెలియజేశారు.

నేడు ప్రజాసభలో శ్రీ ఎ. ఎమ్. థామస్ ప్రశ్నకు సమాధానంగా శ్రీ ఆజాద్ ఈక్రిందివిషయాలను తెలిపారు:

ఇండియా ప్రభుత్వం మొట్టమొదట రెండు సంస్థలను - విశ్వవిద్యాలయ విద్యా కేంద్రకాన్సిల్, యూనివర్సిటీ గ్రాంట్స్‌కమిషన్ - నెలకొల్పాలని భావించింది. ఇటీవల యిక్కడ జరిగిన రాష్ట్రవిద్యామంత్రుల, వైస్‌ఛాన్సలర్‌ల సమావేశం రెండు సంస్థలకు బదులు ఒకే సంస్థ వుండటం సముచితమని సూచించింది.

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ దాదాపు రాధాకృష్ణన్ కమిషన్ సూచించిన పద్ధతిలోనే ఉంటుందన్నారు. అది స్వతంత్ర సంస్థగా ఉండాలా లేక ప్రభుత్వ ఆధ్వర్యాన ఉండాలా అన్న విషయాన్ని గురించి ఇంకా పరిశీలనలో ఉన్నదన్నారు.

శ్రీ బాలభాస్కర్రావుగారి బహిరాగమనం

ఆరేళ్ల అజ్ఞాత వాసంనుండి వచ్చిన విప్లవ వీరునికి ప్రజల అఖండ స్వాగతం

పురిటిగడ్డ, మే 3

అయిదేళ్ళకు పైగా రహస్య జీవితం గడిపిన అనంతరం దివిసీమలాంటి ప్రజానాయకుడు శ్రీ పులెంపాటి బాలభాస్కర్రావుగారు ఆవనిగడ్డ మాజీ స్టేటు ఎమట జామానమీద బయటకు వచ్చారు. ఆ ప్రజానాయకుని బహిరాగమన సందర్భంలో పురిటిగడ్డ సెంటరులో ఆయనకు బ్రహ్మరథమైన స్వాగతం ఏర్పాటు చేశారు.

శ్రీ బాలభాస్కరరావుని తన పోలీసు బలగం బాపట్లలో కాల్చి చంపివేసినట్లు మద్రాసు ప్రభుత్వం గొప్పగా ప్రకటించుకొన్న విషయం పాఠకులకు విదితమే.

తెల్లవారేటప్పటికి పురిటిగడ్డ, డకుమందు వీధుల నిండా రంగు రంగుల తోరణాలు వెలిశాయి. ఎండ తీవ్రంగా కాస్తున్నప్పటికీ తమ ప్రియతమ నాయకున్ని రాకకోసం ఆరేళ్ళ బాలుర దగ్గరనుంచి ఆరవైపోళ్ళ వృద్ధుల వరకు రెండు గంటల నుంచి వేచియున్నారు. బ్యాండు, డప్పుల వాయిద్యాలతో, ప్రభలతో, పాటక జతల ఎడ్లరథంతో ఊరేగింపుకు సిద్ధంగా ఉన్నారు.

కత్తి - సుత్తి ఎర్ర జెండాలతో చక్కగా అలంకరించబడిన బండిలో విప్లవ వీరుడు శ్రీ భాస్కరరావుగారు చనీసులుకాగా, ఊరేగింపు సాగింది. ఏ వీధిలోకి చూచినా జన సమూహాలే; ఏ మొఖంలో చూసినా సంతోషతరంగాలే; ఏ ఇంటి వాకిట చూసినా ఆనందభాష్పభరిత నయనాలే.

విప్లవవీరునికి పాతిక కొబ్బరికాయలు కొట్టి హారతులుపట్టారు. అసంఖ్యాక పూలమాలలతో ప్రజానాయకుని మెడ నిండి పోయింది. ఊరేగింపు యార్లగడ్డ చేరుకొనేసరికి జనం వత్తిడి హెచ్చింది. ఒక వృద్ధుడు బండి వద్దకు రావాలని ప్రయత్నం చేశాడు, కాని, ఆ తొక్కిసలాటలో చేరుకోలేక పోయాడు. వీట్లకేలకు బండిని చేరుకొన్నాడు. శ్రీ భాస్కరరావు చేయిని పట్టుకొని నిమురుతూ, "తిరిగి ఎన్నాళ్ళకు చూశాను నాయనా" అంటూ, ఆప్రయత్నంగా రెండు కన్నీటిబిందువులు రాల్చాడు.

నిమ్మగడ్డలో ఒక వృద్ధమాత పూలమాలవేసి, చెక్కిళ్ళు నిమిరి, నెటికలు విరుస్తూ, "మళ్ళీ ఈ కళ్ళతో నిన్ను చూస్తాననుకోలేదు నాయనా" అంది.

సాయంత్రం నాలుగు గంటలకు బయలుదేరిన ఊరేగింపు రాత్రి తొమ్మిది గంటలకు అంతమైంది. అనంతరం పురిటిగడ్డలో జరిగిన బహిరంగ సభలో, పోలీసులు పెట్టిన యమయాతనలను ధైర్యంగా ఎదుర్కొని నిలబడిన వీరనాం, శ్రీ భాస్కరరావుగారి భార్య అయిన శ్రీమతి వసుమతిగారు అధ్యక్షత వహించారు. ఆ బహిరంగ సభకు 8 వేలమంది ప్రజలు హాజరై, విప్లవ వీరుని సందేశం ఎంతో శ్రద్ధతో విన్నారు.

బజారు ధరలు

విజయవాడ, మే 8

(మధ్యాహ్నం గం. 1-0)

బంగారం ధరలు

మేలిమి: పాట్లా	రు.	87-0-0
మూసా		86-4-0
నవరసు		58-2-0
వెండి: 100 తులములు		164-0-0
1 తులము		1-10-6

ధాన్యం ధరలు

24 నెంబరు	రు.	30-0-0
వంకసన్నాలు		28-0-0
12 నెంబరు		27-0-0
ఆక్కుళ్ళు		26-14-0
కుసుమ		26-14-0
కొణామణి		26-14-0

బియ్యం ధరలు

24 నెంబరు	రు.	67-0-0
వంకసన్నాలు		62-0-0
12 నెంబరు		60-0-0
ఆక్కుళ్ళు		59-4-0
కుసుమ		59-4-0
కొణామణి		59-4-0

అపరాల ధరలు

మినుములు 240 పౌ॥	రు.	61-8-0
కందులు 240 పౌ॥	రు.	44-0-0
నల్లపెసలు మాగాణి ,,	రు.	54-0-0
పచ్చపెసలు ,, 280 పౌ॥		52-0-0
పచ్చపెసలు మెట్టవి 280 పౌ॥		63-0-0
శెనగలు		59-0-0
ధనియాలు 90 పౌ॥		33-0-0
ఉలవలు		45-0-0
ఆముదాలు		43-0-0
పంచదార 224 పౌ॥ బస్తా		87-4-0
బెల్లం మణుగు		6-8-0
మిర్చి ,,		20-0-0
వేరుశెనగ పప్పు 177 పౌ॥		77-12-0
,, నూనె మణుగు		21-10-0
,, కేక్ 160 పౌనులు		17-8-0
,, మడ్డిపిండి 160 పౌ॥		19-0-0
కొబ్బరి కాయలు 1,000		145-0-0
పాలకొబ్బరి		110-0-0
కొబ్బరి నూనె డబ్బా		33-0-0
పసుపు ఫుట్టి		165-0-0
సంచులు 100		89-0-0

కామపీడితులకు సహాయం

(1వ పేజీ తరువాయి)

రెవిన్యూబోర్డు ఈ 5 లక్షల పాలడబ్బాల పంపకం బాధ్యతను రాయలసీమ మొదలగు 10 జిల్లాలలో 28 తాలూకాల్లో తహశీల్దార్లకుఅప్పజెప్పింది.

పాలడబ్బాలను ప్రయివేటు ధర్మసంస్థలకు, ఎయిడెడ్, ప్రయివేటు స్కూళ్ళకు, అనాథ శరణాలయాలకు పంచమని రెవిన్యూబోర్డు ఆదేశించింది. రెవిన్యూశాఖ ఉద్యోగులు గురాళా ఫలితంగా 'ధర్మసంస్థల "ధర్మ బుద్ధి"వల్ల పాలడబ్బాలు బ్లాక్‌మార్కెటుకు చేరాయి. ఈ విలేఖరికి అందిన సమాచారాన్ని బట్టి దాదాపు సగం పాలడబ్బాలు కరువు బాధితులకు అందకుండా బ్లాకు మార్కెట్టు చేరుకున్నాయి.

మద్రాసు బందరు వీధులలోని ఒక షాపులో సోవియట్ పాల డబ్బాలు రూ. 1-2-0 లోపున్న, బ్లాక్‌మార్కెటులో అమ్మబడ్డాయి. తెలుగాత్ర కొంతకాలానికి స్టాకులు తగ్గసరికి డబ్బా ధర 1-4-0 వరకు పెరిగింది. ఈ షాపువారు పాల డబ్బాలను కొన్నవారి గణకు యివ్వనిరాకరిస్తున్నారు. ఈ విలేఖరి మరికొంత మంది మిత్రులు కలసి వేరువేరుగా అప్పుడప్పుడు నాలుగు పాలడబ్బాలు కొనడం జరిగింది. ఎవ్వరినీ రసీదు యివ్వలేదు. షాపువాళ్లు "కార్డు గోలలుగ్యూకి యింకా స్టాకులు వస్తాయని, ఎన్ని కావాలంటే అన్ని యిస్తామని" చెప్పారు.

ఉద్యోగుల ఆవ్మ సంఘం

పాలడబ్బాలు బ్లాక్ మార్కెటుకు చేరుకుంటున్నాయని ధ్వనిపడిసులు చేసిన ఫిర్యాదులపై రెడ్‌క్రాస్ ఉద్యోగి జాతీ అనే అతను ఫ్లోరింటి వచ్చి గ్రామప్రాంతాలను పర్యటించి వెళ్లాడు. ఆయన సోవియట్ విందాం పంపకం బ్లాక్‌మార్కెటుకు పోతున్నదని తెలిపి వెళ్లడించాడట.

పాలడబ్బాలు ధ్వనిపడిసులకు పంచబడిన తర్వాత ఖాళీడబ్బాలను తిరిగి వసూలుచేయవలసిందిగా ఇతడుతోరాడు ఆ సంస్థలు, రెవిన్యూఉద్యోగులు ధ్వనిపడిసులకు పంచిన పాలడబ్బాలన్నీ తిరిగి వస్తున్నవని తప్పుడు రిపోర్టులు పంపి రెడ్‌క్రాస్ కళ్ళల్లోనూ, ధ్వనిపడిసుల నోట్లోనూ దుమ్ముకొట్టారు. బ్లాక్‌మార్కెటు వర్తకులకు యిచ్చి ధ్వనిపడిసులకు అందజేసినట్లు తప్పుడు రిపోర్టులు పంపారు.

జాతీ పర్యటించి వెళ్ళిన తరువాత కూడా మద్రాసు నగరంలో పాల డబ్బాలు బహిరంగంగా అమ్మబడ్డాయి.

సోవియట్ పంపిన గోధుమను పిండిచేసి గంజిలో కలపడానికిగాను గంజి కేంద్రాల నిర్వాహకుల కిచ్చారు. యీ గోధుమను కోయంబత్తూర్‌లో బ్లాక్‌మార్కెటులో అమ్మినందుకు ఒక వర్తకునిపై కేసు జరుగుతున్నది.

మైనర్ పంచాయితీలకు రహస్య బ్యాలెటింగు

మద్రాసు, మే 6

పంచాయితీబోర్డు చట్టంలో సభ్యులు అధ్యక్షుల ఎన్నికకు సంబంధించిన నియమావళిని మద్రాసు ప్రభుత్వం సవరించింది. ఏ పంచాయితీ విషయంలోనూ ఆది స్థానం కాని, మేజరు కాని ఎన్నికలు రహస్య బ్యాలెటు పద్ధతిన జరపడానికి పంచాయితీ బోర్డులకు అధికారం ఇవ్వబడింది. ఈ ఎన్నికల్లో అభ్యర్థులు ఎన్నికల గుర్తులు పెట్టుకోడానికి కూడా యీ సవరణద్వారా అనుమతియ్యబడింది.

చదవండి

ప్రతి పైసలో

వెల: 1-0-0.

భూ రతి నిశ్శేషం

వెల: 2-4-0.

9—5—53

శ్రీ కృష్ణ మూవీస్

హందర్ద్ (హిందీ)

నిమ్మి, శేఖర్, వ్యాస్

శ్రీ సరస్వతి

ఏక్-దో-తీన్ (హిందీ)

సోహీలాల్, మీనా

మూడు ఆటలు

శ్రీమారుతి సినిమా

కన్న తల్లి

జి. వరలక్ష్మి, నాగేశ్వరరావు, వసంత

మూడు ఆటలు

శ్రీదుర్గాకళామందిరం

తండ్రి

బి. యస్. సరోజ, ప్రేమనజీర్

మూడు ఆటలు

శ్రీ వీరాంజనేయ టాకీస్

YUKIWARI SOO

యూ-కి-వారి సూ

మూడు ఆటలు

వరంగల్ - హన్మకొండ

ప్రజలకు శుభసందేశం

ప్రజలందరికీ తెలియజేయడమేమనగా హైదరాబాద్ ప్రభుత్వడాక్టర్ యస్. యమ్. లుఖ్మానాగారు యీ నెల 9 వ తేదీ శనివారం రోజున హన్మకొండకు రానున్నారు. అవసరమున్నవారు తమ కంట్లపరీక్ష, కంట్లయిలాజు, అద్దాలకొరకు హన్మకొండకు వచ్చి డాక్టరుగారి సలహాను పొందండి.

మేనేజరు: జోహారూం అండ్ ఖాద్రూనా (బ్రదర్స్)

7-5-53 నుండి

సరస్వతీ పిక్చర్ ప్యాలెస్ ... విజయవాడ

సరస్వతీ పిక్చర్ ప్యాలెస్ ... గుంటూరు

మోరీవారి మహోజ్వల సంగీత చిత్రం

ఎక్ దిల్ తీన్ అఫ్సానే

నటీనటులు:

బీనా, మోతీలాల్, మజ్నూ, యుకోవారకజ్జూ, కౌశల్య

రాజశ్రీ రిలీజు

సంపాదకుడు. ముద్రాపకుడు. ప్రచురణకర్త:— కొడ్రగడ్డ రాజగోపాలరావు

ముద్రణ:— స్వతంత్ర కనసర్‌న్ లిమిటెడ్‌వారి స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్సు: బకింగ్‌హాం పేట, విజయవాడ

సంపాదకస్థానం:— సుబ్బరూరి చంద్రశేఖరరావు [అన్వేషకు]

కార్యనిర్వాహక సంపాదకులు: కొడ్రగడ్డ రాజగోపాలరావు